## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

هُوَالَّذِیۡ جَعَلَ لَکُمُ الَّیۡلَ لِتَسۡکُنُوۡا فِیۡہِ وَالنَّہَارَ مُبۡصِرًا ؕ اِنَّ فِیۡ ذٰلِکَ لَاٰیٰتٍ لِّقَوۡمٍ یَّسۡمَعُوۡنَ

(سورۃ یونس، آیت 68)

**అనువాదం:** మీరు విశ్రాంతి పొందుటకు రాత్రిని చేసినవాడే అతడు. పగులును ప్రకాశింప జేయునట్టిది చేసెను. (మాటలు) విను వారి కొరకు దీనిలో నిశ్చయముగా వలు సంకేతములు ఉన్నవి.

**(యూనూస్: 68)**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
Qadian

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 10
సంచిక : 6
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

**06 ఫిబ్రవరి 2025 క్రీ, శ. 06 తబ్లీఘ్ 1404 హి, శ.**
**07 షహబాన్ 1446 హి,ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేకముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمۡرِہٖ وَاَمۡرِہٖ

**నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. దుఆలలో అన్నింటి కన్న ముందు నా మిత్రులను అన్ని రకాల బాధల నుండి, ఆపదల నుండి కాపాడమని దుఆ చేయుదును.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

వాస్తవమేమనగా నాతో నా మిత్రుల వ్యవహారము అవయవాలను పోలినట్లు ఉండును. ఈ విషయం నా రోజువారి కార్యక్రమముల వలన నిరూపించ బడుతుంది. ఉదా॥ ఒక చిన్నపాటి వ్రేలుకు నొప్పి పుట్టినప్పుడు శరీరమంతయు ఆందోళన కరముగా, అస్వస్థతగా ఉంటుంది. సరిగా ఇదే విధముగా నా మిత్రులందరు సౌకర్యవంతముగా, క్షేమముగా ఉండాలని అన్ని వేళల, అన్ని సమయాలలో ఆలోచిస్తూ, విచారిస్తూ ఉంటాను. ఈ సానుభూతి ఈ అవేధన ఏదేని బాధతో గాని, కల్పితముగా గాని చూపడం లేదు. కేవలం ఒక తల్లి, తనకు ఎంత మంది పిల్లలు ఉన్నను తన పిల్లలందరు సౌకర్యంగా, క్షేమముగా ఉండాలని కోరుకుంటుందో అదే విధముగా నేను కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఈ బాధను, ఆవేధనను నా మిత్రుల కొరకు నా హృదయంలో అనుభవిస్తున్నాను. వారి పట్ల గల ఈ సానుభూతి ఎంత ఆందోళన కరముగా ఉందుననగా, నా మిత్రులలో ఎవరైన ఒకరు తాను ఏదేని బాధలో చిక్కుకున్నానని లేదా అనారోగ్యమునకు గురి అయ్యానని నాకు ఉత్తరము వ్రాసినచో నా మనసంత ఆవేధన చెందుతూ, భయాన్ని కల్గిస్తుంది. అలా ఆవేధన తోడవుతుంది. క్రమేణా సభ్యుల సంఖ్య పెరిగిన కొలది, ఆవేధన కూడ పెరుగుతుపోతుంది. అప్పుడు ఏ సమయం కూడ నన్ను ఆవేధన, బాధ లేకుండా వదిలివేయదు. ఎందుకనగా ఇంత మంది సభ్యులలో ఎవరో ఒకరు, ఏదో ఒక రకమైన తీవ్ర ఇబ్బందికి గురి అయ్యి ఉంటారు. ఈ విషయం తెలిసినప్పుడు మనస్సు మనస్సులో ఉండకుండా, కలత చెందుతూ విచారణలోకి వెళ్ళిపోవును. ఎంత సమయం ఆవేధనలో గడుస్తుంది అనే విషయాన్ని నేను ఖచ్చితముగా చెప్పలేను. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలా ఉనికి కాకుండా మరే ఉనికి కూడ ఇలాంటి బాధ కరమైన , విచారణకరమైన అంశాల నుండి విముక్తి కల్గించలేదు. అందుకోసమే నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. దుఆలలో అన్నింటి కన్న ముందు నా మిత్రులను అన్ని రకాల బాధల నుండి, ఆపదల నుండి కాపాడమని దుఆ చేయుదును. ఎందుకనగా వారి సమస్యలే నన్ను బాధలలోకి, ఆవేధనలోకి నెట్టి వేస్తుంటాయి. ఏ వ్యక్తికైన, బాధ కల్గినప్పుడు, సమస్య వచ్చినప్పుడు సామూహిక దృకోణంతో అందరి కోసం దుఆ చేయడం జరుగుతుంది. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఆయా సమస్యల నుండి విముక్తి చేకూర్చును. అల్లాహ్ తాలాతో దుఆ చేయాలనే ఉత్సాహము, తొందర పాటు తనం అధికముగా ఉంటుంది. దుఆలు ఆమోదించబడుతాయని ఎంతో సమ్మకం ఏర్పడుతుంది. **(మల్ఫూజాత్ )**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అనస్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఏ ముసల్మానుడైన ఏదైన మొక్కను నాటి నప్పుడు లేదా వ్యవసాయం చేసినప్పుడు వాటి (పొలాలు మరియు పండ్ల చెట్ల) నుండి పశుపక్షాదులు గాని లేక మానవులు గాని తిన్నచో అట్టి ముసల్మాను వ్యక్తికి దాని వలన పుణ్య ఫలము లభిస్తుంది."

■ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఎవరైతే వ్యవసాయం మరియు పశువుల కావల కోసం కాకుండా తన ఇష్టంమేరకు కుక్కను పెంచుకుంటారో, అట్టి వారి పుణ్యం ప్రతి రోజు ఒక కీరదోస కాయంత తగ్గుతు పోతుంది. "

■ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఎవరైతే వ్యవసాయం మరియు మేకల కాపల కోసం కాకుండా కుక్కను పెంచుకుంటారో ప్రతి రోజు వారి పుణ్య ఫలములో నుండి ఒక కీరదోసకాయ ఫలము తగ్గిపోతుంది.

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) నమాజ్ సల్పుచున్న సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంను తెలుపే వాడిని, అందుకు హుజూర్ (స) నాకు సమాధానం కూడ ఇచ్చేవారు. కాని మేము ఎబిసీనియా ప్రస్థానం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల నేను హుజూర్ (స) నమాజ్‌లో ఉండగా సలాంను తెలుపగా, ఈ సారి హుజూర్ (స) సమాధానం ఇవ్వలేదు. కాని (తరువాత) " నమాజ్ కూడ భక్తి శ్రద్ధలతో కూడినది" అని అన్నారు.

**వాస్తవానికి ఈ భవిష్యవాణి నా గురించి చేయడం జరిగింది. ఈ భవిష్యవాణిని బలపర్చుతూ అల్లాహ్ తాలా బరాహీనే అహ్మదియ్యాలో కూడ ఈ హదీస్‌నే దైవవాణి రూపంలో నాపై అవతరింపజేసెను.**

అనువాదం: భూమ్యాకాశములలో నున్న దంతయు అల్లాహ్‌నే సుత్తించును. అతడు రాజు, పరిశుద్ధుడు. శక్తిమంతుడు. వివేకవంతుడు. ం నిరక్ష రాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినుపించును. వారిని పవిత్రలుగా చేయును. వారికి గ్రంథపు, వివేకపు బోధ బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడివుండిరి. ం వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తి మంతుడు. వివేక వంతుడు. ం ఇది అల్లాహ్ అనుగ్రహము. దానిని అతడు కోరిన వానికి ప్రసాదించును. అల్లాహ్ చాలా గొప్ప అనుగ్రహము గలవాడు. **(జుమఅ: 2-5)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పినారు: " దైవ గ్రంథములో ఈ అంశం నిర్ణయించ బడింది. అదేమనగా ఈ సమాజపు రెండవ భాగం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వర్గం అవుతుంది. అందుకే అల్లాహ్ తాలా ఈ వర్గమును వేరుగా ప్రస్తావించాడు. అతడు తెల్పినట్లుగా **వ ఆఖరీనా మిన్ హుం లమ్మ యల్‌హఖూ బిహిం** అనగా ముహమ్మదియ్య సమాజం లో మరొక వర్గం గలదు. అది తరువాత చివరి కాలంలో బహిర్గతము కానున్నది. సహీ హదీస్‌లో ఈ విధముగా గలదు. ఈ సూక్తి అవతరించిన సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ హస్తంను హజ్రత్ సల్మాన్ ఫార్సీ భుజంపై పెట్టి లౌ ఖానల్ ఈ మాన్ ముఅల్లఖన్ బిస్సురయ్య లనా లహు రజులున్ మిన్ ఫారిస్ అని ప్రకటించిరి. వాస్తవానికి ఈ భవిష్యవాణి నా గురించి చేయడం జరిగింది. ఈ భవిష్యవాణిని బలపర్చుతూ అల్లాహ్ తాలా బరాహీనే అహ్మదియ్యాలో కూడ ఈ హదీస్‌నే దైవవాణి రూపంలో నాపై అవతరింపజేసెను. దైవవాణి ప్రకారముగా చూసినచో నా కన్న ముందు ఈ భవిష్యవాణికి ఎవరు కూడ అర్హులు లేకుండిరి. అల్లాహ్ సువార్తవాణి కేవలం నన్నే ఇందుకు అర్హుడిగా ఎంచుకొన్నది. అల్ హంద్‌లిల్లాహ్.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

అల్ హందులిల్లాహ్ నేటి నుండి జల్సా సాలాన జర్మనీ ప్రారంభమవు తున్నది. ఈ రోజు జర్మనీ జమాఅత్ సభ్యులు నన్ను వారి జల్సాలో చూడాలను కున్నారు. కాని మానవునితో కొన్ని మానవతా అవసరాలు ముడిపడి ఉంటాయి. ఆరోగ్యం వంటివి వాటిలో ఒక భాగం. అందువలన మరియు వైద్యుల సలహాల మేరకు చివరి క్షణంలో జర్మనీ పర్యటనను రద్దు చేసుకోవలసి వచ్చింది.

అల్లాహ్ తాలా జల్సాను మరియు అన్ని రకాల ఏర్పాట్లను అన్ని విధాలుగా శుభప్రదం చేయును గాకా!. సభ్యులకు కూద అన్ని కార్యక్రమాల నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని పొందు భాగ్యము కల్పించుగాకా!.

ఒకవేళ అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించనిచో, ఒకవేళ నిష్కాపరతలో అభివృద్ధి చెందుటకు ప్రయత్నించనిచో, ఒకవేళ సుగుణాల పరంగా ఉత్తమమైన ఆదర్శంను ప్రదర్శించనిచో, ఒకవేళ దేవుని దాసుల హక్కులను చెల్లించనిచో, అలాంటప్పుడు జల్సాకు వచ్చిన కూద జల్సా లక్ష్యము నెరవేరదు. ఎలాంటి ప్రయోజనం చేకూరదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జల్సాలో పాల్గొనేవారు, నిజమైన అహ్మదీయులుగా మారుటనే లక్ష్యముగా పేర్కొన్నారు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఈ సంకల్పంతోనే ప్రతి ఒక్కరు జల్సాలో పాల్గొనవలెను. ఈ ప్రత్యేకతలను తమలో ఏర్పర్చుకోవలెను. అల్లాహ్ తాలా మీ కోసం ఏర్పాటు చేసిన ఈ వాతవరణం నుండి ప్రయోజనాన్ని పొందుటకు ప్రయత్నించండి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైఃహిస్సలాతు వస్సలాం జల్సా లక్ష్యాలలో ఒక లక్ష్యమును గూర్చి ఇలా తెలిపారు. "ఏకమయ్యేవారు పరస్పరం పరిచయాలు చేసుకోవాలి. అనగా ఒకరి పట్ల మరొకరు ప్రేమతో, అనురాగాలతో కలిస్తూ పరిచయాలను పెంచుకోవాలి.

మరొక విషయం ఏమిటనగా ఇచట అనేక విజ్ఞాన, శిక్షణా, ఆధ్యాత్మిక పరమైన ప్రగతిని పెంపొందించుటకు ఉపన్యాసాలు చేయబదుతాయి. వాటిని కూద శ్రద్ధగా వినండి. ఆయా ఉపన్యాసాలను వింటూ అల్లాహ్ సన్నిధిలో వాగ్దానాలు చేయండి!. అతని నుండి సహాయాన్ని అర్జించండి. ఓ అల్లాహ్ ! మేము సత్సంకల్పంతో నీ మసీహ్ పిలుపు మేరకు మా మనస్సులను పరిశుభ్రపర్చుకొనుటకు ఇక్కడికి వచ్చాము. కాని ఈ పరిశుభ్రతను మేము మా బలంతో చేసుకోలేము. అందుకే మేము నీ సహాయాన్ని కోరుతున్నాము.

కొన్ని సార్లు రోజువారి జీవితంలో మరియు జల్సా తదుపరి రోజులలో కూద పదవి దారులతో ఒక సాధారణ అహ్మదీ తగాద పదుతుంటాదు, దూషిస్తుంటాదు. ఇలాంటి పరిస్థితులలో జల్సా ఉద్దేశం ఏమిటి? అనే విషయాన్ని కనుక మనస్సులో నాటుకున్నట్లయితే ప్రతి అహ్మదీ తన పూర్వపు తగువులాటలను ముగించుకొనుటకు ప్రయత్నిస్తాదు. ఒకవేళ ఈ స్థితిలో ఎవరైన దురుసుగా ప్రవర్తించినచో ఆ అలవాటును కూద దూరం చేసుకోవదానికి ప్రయత్నించాలి.

జల్సా శుభముల నుండి మనం ప్రయోజనాలను పొందు భాగ్యమును అల్లాహ్ తాలా మ నకు కల్పించుగాకా!. ఈ మూదు రోజులు ప్రత్యేకించి, తదుపరి రోజులలో సాధారణముగా అల్లాహ్ మీ అందరిని తన వైపు నుండి రక్షించుగాకా! తన అనుగ్రహపు వర్షాన్ని కురిపించుగాకా! దుఆలు చేయు భాగ్యమును కల్పించుగాకా!.
ఈ రోజులలో ప్రత్యేకించి జర్మనీ వారిని నేను చూస్తున్నాను. వారు చాలా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాషా అల్లాహ్. మీరు దుఆల వైపు, అల్లాహ్‌ను స్మరించుట వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చండి. అల్లాహ్‌తాలా అన్ని విధాలుగా శుభములను కల్పించుగాకా!. ఆమీన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 23 ఆగష్టు 2024, ( 23 జహూర్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్ హందులిల్లాహ్ నేటి నుండి జల్సా సాలాన జర్మనీ ప్రారంభమవు తున్నది. ఈ రోజు జర్మనీ జమాఅత్ సభ్యులు నన్ను వారి జల్సాలో చూడాలను కున్నారు. కాని మానవునితో కొన్ని మానవతా అవసరాలు ముడిపడి ఉంటాయి. ఆరోగ్యం వంటివి వాటిలో ఒక భాగం. అందువలన మరియు వైద్యుల సలహాల మేరకు చివరి క్షణంలో జర్మనీ పర్యటనను రద్దు చేసుకోవలసి వచ్చింది. ఆపై ఎం.టి.ఏ ద్వారా ఇక్కడి నుండే జర్మనీ జల్సా కార్యక్రమాలలో పాల్గొనవచ్చునని, ఇక్కడి నుండే జర్మనీ జల్సాలో పాల్గొనేవారిని ఉద్దేశించి ప్రసంగించ వచ్చునని నిర్ణయించ దమైనది. ఇది కూద అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే జరుగుతుంది. అల్లాహ్ తాలా మనకు ఇట్టి భాగ్యమును కల్పించుగాకా!.

అల్లాహ్ తాలా మనకు చేసిన ఉపకారమేమనగా, నేటి కాలపు ఆవిష్కరణలలో అతదు ఈ విధమైన సంప్రదింపుల మాధ్యమమును ఏర్పాటు చేశాదు. చాలా మంది ప్రత్యక్షముగా కలుసుకోవాలని భావించారు. అల్లాహ్ తాలా ఇందుకు తగిన అవకాశంను మరోసమయంలో ఏర్పాటు చేయుగాకా!. మొత్తానికి ఈ మాధ్యమము ద్వారా కనీసం జల్సాలో పాల్గొనాలనే భావాలను సుమారు 60% నుండి 70% వరకు పూర్తి అవుతుంది. అక్కడి దృశ్యాలు ఇన్నా అల్లాహ్ వస్తూంటాయి. ఇప్పుదు కూద నేను అక్కడ కూర్చున్నటు వంటి జమాఅత్ సభ్యులను చూస్తున్నాను.

అల్లాహ్ తాలా జల్సాను మరియు అన్ని రకాల ఏర్పాట్లను అన్ని విధాలుగా శుభప్రదం చేయును గాకా!. సభ్యులకు కూద అన్ని కార్యక్రమాల నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని పొందు భాగ్యము కల్పించుగాకా!.

ఈ సంవత్సరం జర్మనీ జమాఅత్‌కు ఉన్నటు వంటి అలవాటు భిన్నముగా ఏర్పాట్లు చేయదం జరిగింది. నిర్మాణాత్మకమైన పెద్ద పెద్ద హాలులలో జల్సా కార్యక్రమాలు కొనసాగేవి. అందువలన జల్సా నిర్వాహన ప్రాంతంలో కూద అంత పెద్దగా ఏర్పాట్లు చేయవలసిన అవసరం వారికి ఉండేదికాదు. పైగా ప్రజలకు కూద నిర్మాణాత్మకమైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేవి. కాని ఈ సంవత్సరం విశాలమైన మైదానంలో జల్సా ఏర్పాట్లను నిర్వహించదం జరిగింది. కావున ఇందులో కొన్ని సమస్యలు, లోటు పాట్లు కూద ఎదురుకావచ్చును. ప్రత్యేకించి జల్సాలో పాల్గొనేవారికి. కాని ఆయా సమస్యలను, లోటుపాట్లను భరిస్తూ, జల్సా లక్ష్యాన్ని పూర్తి చేయవలసిన బాధ్యత ఇరువురిపై ఉంటుంది. అనగా జల్సా నిర్వాహకులపై మరియు జల్సాలో పాల్గొనేవారిపై. ఇరువురి లక్ష్యము ఒకటై ఉండాలి. సమస్యలను చూసి ఆందోళనలకు గురి కాకూడదు. ఫిర్యాదులు చేయకూడదు. నెమ్మది నెమ్మదిగా

ఈ నిర్వాహణ వ్యవస్థ కూడ చాలా అనుభవంను నేర్చుకొనును. ఇంగ్లాండ్‌లో కూడ ఇలాంటి సమస్యలు ఉండేవి. ఇప్పటికి కూడ కొన్ని ఉంటాయి. కాని గతంలో కన్న ఎంతో మెరుగైన ఏర్పాట్లను, సౌకర్యాలను అందించడం జరుగుతుంది. కావున ఈ రోజులలో ఆయా సమస్యలను మనం నవ్వుతూ, ఆనందిస్తూ ఎదుర్కొంటూ, మనం మన లక్ష్యమును చేరుకోవడానికి ప్రాధాన్యతను ఇవ్వాలి.

ఇంగ్లాండ్ జల్సా సాలాన నిర్వహించి ఇంకా ఒక నెల కూడ పూర్తి గాలేదు. ఆ నిర్వాహనలో కూడ ఏర్పాట్లను గూర్చి కొనియాడిని ప్రజలు ఆయా ఏర్పాట్లలోని కొన్ని లోపాలను గూర్చి కూడ తెలిపారు. ఈ లోపాలు, పొరపాట్లు ఎల్లప్పుడు తోడుగానే ఉంటాయి. వాటిని దూరం చేయడానికి నిర్వాహకులు ప్రయత్నించారు. ఇక ముందు కూడ ఇన్షా అల్లాహ్ ప్రయత్నిస్తుంటారు. ఒకవేళ పాల్గొనే సభ్యులందరు సహకరించినచో, సేవకులు కూడ తమ శక్తి సామార్థ్యముల మేరకు ప్రయత్నించినచో , అందరం కలిసి అన్ని విధాలుగా ఏర్పాట్లను మన మన సామర్థ్యములు, పరిధులను దృష్టియందుంచుకోని మేరుగు పర్చుటకు ప్రయత్నించినచో అల్లాహ్ తాలా వాటిలో శుభములను కల్పిస్తాడు. ఇందుకోసం నేను సేవకులందరికి ముందుగా తెలియజేయు నదేమనగా అన్నింటి కన్న ముందు మీరు అతిథుల ఉత్తమ ఆతిథ్యంనకై సాధ్యమైనంత మేరకు మనస్ఫూర్తిగా కృషి చేయడం మీ ప్రథమ బాధ్యత. ఎల్లప్పుడు సుగుణాలను ప్రదర్శించండి. అన్ని శాఖలకు చెందిన సేవకులందరు చిరునవ్వుతో అతిథులను పలుకరించండి. దుఆలు చేస్తూ సేవలందించండి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆహ్వానించినందుకు విచ్చేసిన అతిథులకు మనం సేవలు చేస్తున్నాము అనే భావాజాలంతో సేవలందించండి. ఎలాంటి పరిస్థితులు ఎదురైనప్పటికి మనం మాత్రం మన వ్యవహార ప్రామాణికాన్ని ఉన్నత స్థాయిలో ఉండేటట్లుగా చూసుకోవాలి. సేవలందిస్తూ ఉండాలి. అతిథులు కూడ జల్సా లక్ష్యమును దృష్టియందుంచుకోవాలి. నేను ముందుగా తెల్పినట్లుగా అన్ని రకాల బాధలను, ఇబ్బంధులను భరిస్తూ, ఈ మూడు రోజులలో ఆ లక్ష్యాన్ని నెరవేర్చుటకు ప్రయత్నించవలెను.

యు.కే జల్సా సాలానలో నేను తెల్పినటు వంటి లక్ష్యమే మనందరి లక్ష్యం. జల్సాలు నిర్వహించబడే అన్నిచోట్ల కూడ ఈ లక్ష్యాలనే ప్రతి అహ్మదీయుడు ముందు ఉంచుకోవాలి. ఒకవేళ ఈ లక్ష్యముతోనే జల్సాలో పాల్గొన్నచో జల్సాలో పాల్గొనేవారు అల్లాహ్ ప్రీతి కొరకు అన్ని రకాల బాధలను , ఇబ్బందులను భరించగల్గుతారు. అలా వారు అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారవుతారు. అల్లాహ్ తాలా ప్రతి ఒక్కరికి ఇట్టి భాగ్యమును ప్రసాదించుగాకా!. మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అల్లాహ్ తాలా మనకు అందించిన అనుగ్రహాలలో అత్యంత గొప్ప అనుగ్రహం, అది కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా అల్లాహ్ తాలా మనకు అందించిన అనుగ్రహం ఏమిటనగా, మనం సంవత్సరంలో ఒకసారి ఒకచోట ఏకమై మనం మన ఆధ్యాత్మికతను, సుగుణాలను ఉన్నతీకరించుకొనుటకు తగిన విధానాలను అలవర్చుకోవాలి. మనలను అల్లాహ్ తాలాకు అతీసమీపనంకు చేర్చునట్టి, ధార్మికతను అభివృద్ధి చెయునట్టి కార్యక్రమాలను మనం నిర్వహించుకోవాలి. అంతేగాకా మనం అత్యుత్తమమైన సుగుణాలను అలవర్చుకొనుటకు, పరస్పర హక్కులను చెల్లించుకొనుటకు తగిన ఉన్నతమైన ప్రామాణికాలను నేర్చుకోవాలనే సంకల్పంతో రాత్రింభవళ్ళు గడుపవలెను. పరస్పరం ప్రేమాభిమానాల అనుబంధాలను పెంచుకోవలెను. కోపతాపాలను విడిచి పెట్టవలెను. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఎల్లప్పుడు కృషి చేయవలెను. అన్ని రకాల చెడుల నుండి తమను తాము దూరంగా ఉంచుకోవలెను. ఇలాంటి వాటిని అలవర్చు కుంటారనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు మన నుండి ఆశించారు. ఈ అలవాట్లు మరియు సుగుణాలే అల్లాహ్ తాలాకు కూడ ఇష్టం. ఇందుకోసమే అల్లాహ్ తాలా మనలను మానవులుగా సృష్టించాడు. పైగా ప్రాణ కోటిలోనే వివేకవంతులైన ప్రాణకోటిగా తీర్చిదిద్దాడు. కావున జల్సాలో పాల్గొనే ప్రతి అహ్మదీయుడు ఎల్లప్పుడు ఈ విషయాలను తమ దృష్టియందుంచుకోవాలి.

ఒకవేళ అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించనిచో, ఒకవేళ నిష్టాపరతలో అభివృద్ధి చెందుటకు ప్రయత్నించనిచో, ఒకవేళ సుగుణాల పరంగా ఉత్తమమైన ఆదర్శంను ప్రదర్శించనిచో, ఒకవేళ దేవుని దాసుల హక్కులను చెల్లించనిచో, అలాంటప్పుడు జల్సాకు వచ్చిన కూడ జల్సా లక్ష్యము నెరవేరదు. ఎలాంటి ప్రయోజనం చేకూరదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలు కేవలం ఈ లక్ష్యమును అర్థం చేసుకోని నెరవేర్చుటకు ప్రయత్నించిన మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జల్సా ప్రారంభించడానికి గల కారణాలను అర్థం చేసుకునే వారి పక్షంలోనే స్వీకరించబడుతాయి. కావున వారు (అ) ఇలా తెలిపారు. " ప్రస్తుత కాలంలో పీరులు తమ బాహ్యావైభవాన్ని ప్రదర్శించున్నట్లుగా నేను నా జమాఅత్ సభ్యులను ఏకం చేయాలని నేను ఏ మాత్రం భావించడం లేదు. నిజానికి చెప్పదలచినచో దేవుని దాసుల సంస్కరణయే లక్ష్యముగా మరియు ఉద్దేశముగా నేను ఏకం చేస్తున్నాను. "

**(షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పేజి 395)**

అనగా నేను జల్సా నిర్వహించుటకు గల ప్రాథమిక ఉద్దేశము, లక్ష్యము ఏమిటనగా, అల్లాహ్ తాలా అనుమతితో, అల్లాహ్ తాలా ప్రీతితో, అల్లాహ్ తాలా ఆదేశంతో అల్లాహ్‌ను పొందువాడిని కావలెను.

కావున ప్రతి అహ్మదీయుడు ఈ విషయాలను ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. కేవలం జల్సాలోనే కాకుండా ప్రాపంచిక వ్యవహారాలలో కూడ ప్రతి అహ్మదీయుడు వీటిని గుర్తుంచుకోవాలి. కాని ప్రత్యేకించి ఈ జల్సాలో పాల్గొన్న మీరు ఈ విషయాలను ప్రత్యేకతతో గుర్తుంచుకోవాలి. ఒకవేళ మీరు వీటికి అనుగుణముగా నడుచుకున్నచో అప్పుడే మీరు జల్సా లక్ష్యాలను నెరవేర్చిన వారు అవుతారు. ఒకవేళ అల్లాహ్ తాలా మీ అనుబంధం ఏర్పడనిచో, ఒకవేళ మీ ఆధ్యాత్మిక, సుణాలు ఉన్నతీకరించ బడనిచో, ఇలాంటి వారు జల్సాలో పాల్గొన్న కూడ ఇలాంటి వారిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు చాలా అయిష్టతను వ్యక్తపర్చినారు.

ఇక్కడ ఏర్పాటు చేసిన నూతన ఏర్పాట్ల వలన మీరు వేలాదిగా ఏకమైనను, కేవలం ఇక్కడే గాకుండా జల్సాలు నిర్వహించబడే అన్నిచోట్ల ఒకవేళ అక్కడ కూడ వేలాదిగా సమావేశమైనను. పెద్ద సంఖ్యలో ఏకమైనను, జల్సా లక్ష్యమును నేరవేర్చనిచో, నిష్టాపరతను పెంచుకోనిచో జల్సాలో పాల్గొన్నప్పటికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. అంతేగాకా జల్సాను నిర్వహించడం వలన కూడ ఎలాంటి లాభం ఉండదు. ఈ విషయాన్నే హుజూర్ (అ) ఇలా తెలిపారు.

" ఈ భవదీయుడి బైఅత్‌లో పాల్గొన్నటు వంటి స్వచ్ఛమైన వారందరికి తెలియ జేయునదేమనగా, బైఅత్ చేయు ఉద్దేశమేమనగా, ప్రాపంచిక ప్రేమ చల్లబడి పోయి, తమ కరుణామయుడైన సృష్టికర్త మరియు ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ మనస్సులో ఉప్పొంగవలెను. అంతేగాకా పరలోక ప్రయాణం దుర్లభముగా ఉండనటు వంటి తెగింపు స్థాయి ఏర్పడవలెను. "

**(ఆస్మానీ ఫైసలా, రూహాని ఖజాయిన్, సంపుటి 4, పేజి 351)**

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో పెద్ద బాధ్యతను మనపై మోపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనపై ఎంతో గొప్ప నమ్మకాన్ని పెంచుకున్నారు. అనగా తమ ప్రేమలపై అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమకే మనం ప్రాధాన్యతను ఇవ్వవలెను. ఏ ప్రాపంచిక ప్రేమ కూడ వారి ప్రేమలకు పోటిగా నిలబడకూడదు. ఈ విషయం మన మనస్సులో నాటుకపోయినప్పుడే మన ప్రాపంచిక జీవితం బాగుపడుతుంది. పరలోక జీవితం కూడ బాగుపడుతుంది. ఈ ప్రపంచం కూడ బాగుపడుతుంది.

కావున ఈ విషయాలను జల్సాలో పాల్గొనేవారు ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఈ మూడు రోజులలో మనం ఈ విషయాలను పరీక్షించుకోవాలి. వాటిని పదే పదే గుర్తు చేసుకోవాలి. పదే పదే తమ మేధస్సులో నింపుకోవాలి. ఒకవేళ మీరు ఈ విధముగా చేసుకున్నట్లయితే అప్పుడుమీరు జల్సాలో పాల్గొన్న లక్ష్యము నెరవేరుతుంది. ఒకవేళ అలా కానిచో మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలను గౌరవించనట్లు అవుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించు భాగ్యమును కల్పించి అల్లాహ్ తాలా మనపై గొప్ప ఉపకారం చేశాడు. కావున ఇప్పుడు మనం విశ్వసించిన తరువాత, వారి బైఅత్ చేసిన తరువాత, ఆధ్యాత్మిక పరమైన మరియు గుణగణాల పరమైన ప్రగతిని సాధించుటకు ప్రయత్నించనిచో మనం మన బైఅత్ యొక్క హక్కును కూడ చెల్లించని వారలము అవుతాము. ఈ విషయాలను జల్సాలో పాల్గొనే ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. ప్రాపంచిక అనుగ్రహాలు ఒక అహ్మదీయుడిని నిష్టాపరత నుండి దూరం చేయునట్టివిగా కాకూడదు. అల్లాహ్ తాలాను ఆరాధించుట నుండి దూరం చేయకూడదు. నమాజ్‌లను మర్చిపోయేటట్లుగా చేయకూడదు. ఉన్నతమైన సుగుణాలను మన నుండి లాగుకునేవిగా కాకూడదు. ఈ వ్యాపారములు, ఈ ప్రాపంచిక అనుగ్రహాలు అల్లాహ్ తాలా మనకు అందించాడు. ఇక్కడికి వచ్చిన తరువాత చాలా మంది ప్రజల పరిస్థితులు చాలా మేరుగు పడ్డాయి. నిజం చెప్పాలంటే పాకిస్తాన్‌లో ఉన్నటు వంటి పరిస్థితుల దృష్ట్యా చూసినచో లేదా గతంలో ఉన్నటు వంటి పరిస్థితుల దృష్ట్యా చూసిన కూడ, అధిక ధరలు, ఆర్థిక మాంధ్యము ఏర్పడినకూడ అందరు బాగుపడ్డారు. మీరు పరిస్థితులు బాగుపడ్డాయి. ఆర్థిక పరంగా బలపడ్డారు. ప్రాపంచిక పరముగా చూసినచో పాకిస్తాన్‌లో కన్న గౌరవముగా జీవిస్తున్నారు. కావున ఈ విషయాలన్నింటిని గుర్తుంచుకోవాలి. వీటికై

అల్లాహ్ తాలా ఎల్లప్పుడు కృతజ్ఞతలు తెల్పుకోవాలి. అల్లాహ్ పట్ల ప్రేమను, అతని ప్రవక్త (స) ప్రేమను తమ హృదయాలలో అత్యధికముగా పెంచుకోవాలి. అదే విధముగా తమ నిష్టాపరత స్థాయిని కూడ పెంచుకోవడానికి పదే పదే ప్రయత్నిస్తు ఉండాలి. ఈ లక్ష్యము కొరకే జల్సాలను నిర్వహించడం జరుగుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. హుజూర్ (స) ఒక మాధ్యమును ఏర్పాటు చేశాడు. ఒక మార్గాన్ని సుమగం చేశారు. ఒక కారణంను చూపించాడు. తద్వారా త్వరితగతిలో నిష్టాపరతలో అభివృద్ధి చెందవచ్చును. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన హుజూర్ (స) ఈ సందర్భమును పురస్కరించుకొని ఒక శిక్షణా కార్యక్రమమును చేపట్టారు. అంతేగాని జల్సాలో పాల్గొనేవారే తమ నిష్టాపరతను పెంచుకోవాలని ఉద్దేశం కాదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన ప్రతి ఒక్కరు తమ నిష్టాపరత ప్రామాణికాన్ని పెంచుకున్నప్పుడే వారు తమ బైఅత్ లక్ష్యమును నెరవేర్చిన వారు అనబడుతారు. జల్సాలో పాల్గొన్న మీరు నిశ్చయముగా ఈ సంకల్పంతోనే పాల్గొని ఉంటారు. పాల్గొనాలి కూడ. మీరు మీ గత నిష్టాపరత ప్రామాణికంను పెంచుకోవాలి. కావున ప్రతి అహ్మదీయుడు ఈ కోణంలో అన్ని విధాలుగా తమ శక్తి సామర్థ్యముల మేరకు ప్రయత్నించాలి. ఆయా లక్ష్యాలను సాధించాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను ఏర్పాటు చేయడంలోని అతి ముఖ్యమైన ఉద్దేశమేమనగా, ప్రపంచంలో కనుమరుగైన నిజమైన దైవజ్ఞానంను, ఈ ప్రపంచంలో నేడు కనిపించని అసలైన నిష్టాపరత, పవిత్రతలను మరల పునరుద్ధరింపజేయడం ".

**(మల్ఫూజాత్ సంపుటి 7, పేజి 277-278, ముద్రణ 1984)**

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. " మీకు మీరుగా నా జమాఅత్ సభ్యులుగా భావించుకొను ఓ ప్రజలారా! మీరు నిజమైన నిష్టాపరత మార్గాలను అనుసరించినప్పుడే ఆకాశంలో నా జమాఅత్ సభ్యులుగా పరిగణించబడుతారు. "

**(కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్, సంపుటి 19, పేజి 15)**

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు: " దేవుని వైభవాన్ని మీరు మీ హృదయాలలో సుస్థిరపర్చుకోండి. అతని దైవ ఏకత్వంను కేవలం నోటి మాటలతో కాకుండా ఆచరణాత్మకముగా నిరూపించండి. తద్వారా అల్లాహ్ తాలా కూడ ఆచరణాత్మకముగా మీపై తన మాధుర్యమును, ఉపకారమును ప్రదర్శించును గాకా!. "

**(అల్ వసియ్యత్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 308)**

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఉపదేశాలను మీరు ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. నేను ముందుగా తెల్పినట్లుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జల్సాలో పాల్గొనేవారు, నిజమైన అహ్మదీయులుగా మారుటనే లక్ష్యముగా పేర్కొన్నారు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఈ సంకల్పంతోనే ప్రతి ఒక్కరు జల్సాలో పాల్గొనవలెను. ఈ ప్రత్యేకతలను తమలో ఏర్పర్చుకోవలెను. అల్లాహ్ తాలా మీ కోసం ఏర్పాటు చేసిన ఈ వాతవరణం నుండి ప్రయోజనాన్ని పొందుటకు ప్రయత్నించండి. అంతేగాకా ఈ రోజులలో అన్ని రకాల ప్రాపంచిక పరమైన ఆలోచనల నుండి తమను తాము దూరం ఉంచుకొనుటకు ప్రయత్నించండి. భవిష్య జీవితంలో కూడ మీరు ఈ ప్రాపంచిక పరమైన ఆలోచల నుండి తమను తాము దూరంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తాము మరియు ధర్మమును ప్రాపంచికముపై ప్రాధాన్యత నిచ్చుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తాము, ఇందుకోసం మా శక్తి సామర్థ్యములన్నింటిని ఖర్చు చేస్తాము అనే సంకల్పంతో తమను తాము పవిత్రులుగా మార్చుకొనుటకు ప్రయత్నించండి. ఎవరైతే నిజమైన నిష్టాపరతను మరియు పవిత్రతను తమలో అలవర్చుకున్నారో, తమ స్థితి గతులను చక్కదిద్దుకుంటూ తమ సత్కార్యముల ప్రామాణికమును పెంచుకొనుటకు ప్రయత్నిస్తారో వారినే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు తమ జమాఅత్ సభ్యులుగా పరిగణించారు. అంతేగాకా అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం కోసం సాధ్యమైనంత వరకు ప్రయత్నించండి, మీ నోటితో దైవ స్మరణ చేస్తూ ఉండండి, మీ రాత్రులను, పగలులను నమాజ్‌లతో గడపండి అని కూడ ఆకాంక్షను వెల్లడించారు. అదే విధముగా మానవుడు జీవనాధారం కోసం మరియు సమాజంలో ఉన్నందుకు చేపట్టినట్టి ప్రాపంచిక పనులు మిమ్ములను మీ దైవ స్మరణ నుండి మరిపించునవిగా ఉండకుండా చూసుకోవాలని, వాటిని దేవునికి భిన్నముగా నిలబడకుండా చూసుకోమ్మని ఆకాంక్షించారు. ప్రతి పనిలో అల్లాహ్ ప్రీతిని అన్వేషించు ఆతృత కనిపించాలని ఆకాంక్షించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " ఎవరిని గూర్చి అయితే లా తుల్‌హీహిం తిజారతున్ వ్వలా బయిఉన్ అన్ జిక్‌రిల్లాహి (అన్నూర్: 38) అని చెప్పబడిందో వారే అల్లాహ్ యొక్క నిజమైన దాసులు అనే విషయాన్ని గుర్తుంచుకోండి. మనస్సు ఎప్పుడైతే అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన అనుబంధాన్ని, ప్రేమను పెంచుకొంటుందో అప్పుడు ఆ మనస్సు అల్లాహ్ నుండి దూరమే కాదు. ఆ స్థితి ఈ ఉదహారణ ద్వారా అర్థమవుతుంది. అనగా ఒకవేళ ఎవరి కుమారుడైన అనారోగ్యమునకు గురైనచో అతడు ఎక్కడికి వెళ్ళినా, ఏ పని చేసినా అతని మనస్సు మాత్రం అతని కుమారుడిపైనే ఉంటుంది. అదే విధముగా ఎవరైతే అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన అనుబంధాన్ని, ప్రేమను పెంచుకుంటారో వారు ఎట్టి పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలాను మర్చుపోలేరు. "

**(మల్ఫూజాత్ సంపుటి 7, పేజి 20-21, ముద్రణ 1984)**

మొత్తానికి అల్లాహ్ తాలాను స్మరించుకోవడం, అతనిని గుర్తుంచుకోవడంను ప్రతి అహ్మదీయుడు ఎల్లప్పుడు జ్ఞప్తియందుంచుకోవాలి. అల్లాహ్ ప్రీతిని ఆశిస్తూ ప్రతి పనిని చేయుటకు, అల్లాహ్ పేరును నా నోటితో ఎల్లప్పుడు ఉచ్ఛరించుటకు , అల్లాహ్ తాలా చేయకూడదని ఆదేశించిన పనుల నుండి దూరంగా ఉండుటకు ఎల్లప్పుడు ప్రయత్నించవలెను. నా ప్రతి కదలిక, నిలకడ అల్లాహు తాలా దృష్టిలో ఉన్నది కావున అల్లాహ్ తాలా ఆగ్రహానికి కారణమయ్యే ఏ పనిని నేను చేయకూడదు అనే విషయాన్ని కూడ గుర్తుంచుకోవాలి. ఎల్లప్పుడు మనస్సులో నాటుకోవాలి. పదే పదే ఆలోచించుకోవాలి.

ఈ స్థితిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలో చూడాలను కున్నారు. ఈ స్థితిని పొందడానికి మనం నిరంతరం ప్రయత్నిస్తుండాలి. కావున మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన బైఅత్ వాగ్దానమును నెరవేర్చుటకు సాధ్యమైనంత వరకు ప్రయత్నిస్తామని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలకు ప్రభావితులమై హుజూర్ (అ) లక్ష్యమును పూర్తి చేయుచూ, కృతీకా నక్షత్రము నుండి విశ్వాసమును తిరిగి తీసుకరావడం కోసం పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తామని, మా విశ్వాస బలహీనతలతో ప్రాపంచిక కార్యకలాపాలలోనే మునిగి పోకుండా ఎల్లప్పుడు ఖుర్ఆన్ బోధనలకు అనుగుణముగా నడుచుకుంటూ శ్రేష్ఠమైన సమాజంలో పరిగణించబడుతామని ఈ రోజే వాగ్దానం చేయవలెను. అల్లాహ్ తాలా శుభములను కల్పించిన సమాజంలో చేరుటకు, తమ ప్రతి ఆచరణతో పవిత్రమైన ఆదర్శమును నెల్పుటకు ప్రయత్నించెదము. ఈ విశ్వాసం మరియు ఈ బోధనలను మన హృదయాలలో మన నడవడికలో ఇన్షా అల్లాహ్ ఎల్లప్పుడు స్థిరమై ఉంటాయని మనం వాగ్దానం చేద్దాం. అంతేగాకా మనం అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా తమ నాలుకలతో అల్లాహ్‌ను స్మరించుకుంటూ ఉంటాము. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా **యా అయ్యుహల్లజీన ఆమనూ ఉజ్‌కురూ ల్లాహ జిక్‌రన్ కసీరన్ (అహ్‌జాబ్: 42)** అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్‌ను చాలా అధికముగా స్మరించుకోండి. మొత్తానికి అల్లాహ్ తాలా ఇట్టి అవకాశాన్ని కల్పించాడు. తద్వారా మనం ఆయా విషయాలు గుర్తు చేసుకుంటాము, ఈ రోజులలో అల్లాహ్ స్మరణ వైపు ఆలోచనలు మళ్ళుతాయి, నమాజ్‌ల వైపు దృష్టి కేంద్రీకృతము అవుతుంది. ఫలితముగా నిష్టాపరత యొక్క ప్రామాణికత పెరుగుతుంది. మనం అల్లాహ్ తాలా సామీప్యంను పొందువారలము అవుతాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా వాటి ఫలితముగా అల్లాహ్ తాలా ఆచరణాత్మకముగా కూడ తన ప్రీతిని, ఉపకారమును మనపై కురిపించును. కావున నిష్టాపరతలో ప్రగతిని సాధించినచో అల్లాహ్ తాలా యొక్క ప్రీతి మరియు ఉపకారములు మనపై కురుస్తాయి. వాటి ఫలితముగా అల్లాహ్ తాలా హక్కులు చెల్లించబడుతాయి. ఈ ప్రార్థన హక్కు దైవ నామ స్మరణలతో నెరవేరుతుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు జల్సాను పురస్కరించుకొని ఈ విషయాన్ని ఈ విధముగా తెలిపారు. ఎందుకనగా జల్సా ధార్మిక క్షేత్రాలలో పరిగణించబడుతుంది **(జల్సా సాలాన ప్రారంభోత్సవ ఉపన్యాసం 26 డిసంబర్ 1931. అన్వారుల్ ఉలూమ్, సంపుటి 12 పేజి 389)** కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ జల్సాలో పాల్గొను ఉద్దేశమును ఆధ్యాత్మిక ప్రగతిని సాధించడం అని, అందుకు అనుకూలమైన అతి పెద్ద మాధ్యమం నమాజ్‌లు మరియు దైవనామ స్మరణలు అని తెలిపారు. ఈ దైవ నామ స్మరణను గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు. అతిముఖ్యమైన ప్రయోజనాలలో అతి పెద్ద మరియు గొప్ప ప్రయోజనం **ఉజ్‌కురూ ల్లాహ్ యజ్‌కుర్‌కుం.** అనగా ఒకవేళ మీరు దైవనామ స్మరణ చేసినట్లయితే అల్లాహ్ తాలా కూడ మిమ్ములను గుర్తు చేసుకుంటాడు. కావున ప్రియనేస్తం, సంరక్షకుడు, సృష్టికర్త మరియు నిజమైన యజమాని అయినా అల్లాహ్ ఎవరినైతే గుర్తుంచుకుంటాడో అతడు నిజానికి చాలా

అదృష్టవంతుడు. అతనిపై అల్లాహ్ ప్రీతి మరియు ఉపకారంలు అనుగ్రహించ బడుతాయి.

కావున ఆ రోజులలో ఈ ప్రధానమైన కార్యాచరణ వైపు మనందరి దృష్టి కేంద్రీకృతం కావలెను. వారు జల్సా ప్రాంగణంలో కూర్చొని జల్సా కార్యక్రమాలు వింటున్న స్త్రీలు అయినను, పురుషులైనను లేదా వివిధ ప్రాంతాలలో డ్యూటీలు చేస్తున్న స్త్రీ పురుషులైనను, లజ్నా, నాసిరాతుల్, అత్‌ఫాల్‌కు చెందినవారైనను అందరు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒకవేళ మనం నమాజ్‌లకు, ప్రార్థనలకు ఇవ్వవలసిన ప్రాధాన్యత ఇవ్వకుండా ఉన్నచో, మనం అల్లాహ్ తాలా యొక్క ఆ అవతారునితో స్వచ్ఛమైన అనుబంధాన్ని పెంచుకున్న వారలము కాలేము, అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారలము కూడ కాలేము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. " మీరు నిజముగా నిష్టాపరతకు చెందిన మార్గాలను అనుసరించినపుడు మీరు ఆకాశంలో నా జమాఅత్ సభ్యులుగా పరిగణించ బడుతారు. "

**(కిస్తియే నూహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పేజి 15)**

ఈ ఒక్క వాక్యముతోనే మన వెంట్రుకలు నిక్కబొడుచుకోవాలి. మనం ఈ వాక్యమును చదువుతాము, వింటాము. జమాఅత్ కార్యక్రమాలలో అనేక సార్లు ఈ పదాలను ఉచ్చరిస్తూ ఉంటాము. కాని నామమాత్రముగానే మనము వాటిని చూస్తుంటాము. ఉచ్చరిస్తుంటాము, వింటూ ఉంటాము ఆపై వెళ్ళిపోతుంటాము. అంతేగాని ఒక్కక్షణం కూడ ఆ వాక్యములను గూర్చి శ్రద్ధతో ఆలోచించము. తాత్కాలికముగా శ్రద్ధ కల్గిన మరల వాటిని మర్చిపోతుంటాము. అందుకే ఒక స్వచ్ఛమైన అహ్మదీయుడికి, ఒక నిజమైన అహ్మదీయుడికి చాలా చింతన ఉండవలెను. ఈ విషయాలను గూర్చి తన మనస్సులో అనుక్షణం ఆలోచించుకోవాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్ ఉపదేశిస్తూ చేసిన హితబోధ వాక్యములు, అక్షరాలు మనలను కంపింప జేయునవి. నిస్సందేహముగా మనం చెబుకుంటాము. మేము అహ్మదీయులము అని లక్షల సార్లు చెబుకుంటూ ఉంటాము. కాని ఒకవేళ ఆకాశపు దైవం తన పట్టికలో మన పేర్లను చేర్చనిచో మనం అహ్మదీయులము అని చెప్పుకోవడం వృధాయే అవుతుంది. మనం ఈ జల్సాలో పాల్గొనడం కూడ వ్యర్థమే అవుతుంది. అందుకే ఈ రోజులలో ప్రత్యేకించి దుఆలు చేయాలి. అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచుకోవాలి. దైవ స్మరణలో లీనమైపోవాలి. తమ మనస్సులోని అంధాకారపు తెరలను తెంచుకోవాలి. అంధాకారమును ప్రారదోరాలి.

ఈ సందర్భమును పురస్కరించుకోని నేను ఇక్కడ ఒక పథకమును ప్రస్తావించ దలిచాను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు ఒక దైవ స్వప్నాము ను చూశారు. ఆ స్వప్నములో ఒక మహానుభావుడు వారిలో ఇలా అన్నారు. ఒకవేళ జమాఅత్‌కు చెందిన ప్రతి పెద్ద వయస్సువారు 200 సార్లు ఈ దురూద్ షరీఫ్‌ను అనగా సుబ్‌హానల్లాహి వబిహమ్‌దిహీ సుబ్‌హానల్లాహిల్ అజీమ్ అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ్వఆలి ముహమ్మద్ ను చదివినచో, అదే విధముగా మధ్య వయస్సు వారు అనగా 15 నుండి 55 సంవత్సరాలు గలవారు 100 సార్లు చదివినచో , బాలబాలికలు 33 సార్లు చదివినచో, మరల పసి పిల్లల తరుపున వారి తల్లిదండ్రులు 3 నుండి 4 సార్లు చదివినచో, అదే విధముగా పైన పేర్కొనబడిన వయస్సు వారందరు 100 సార్లు అస్తఘ్‌ఫిరుల్లాహ్‌ను చదివినచో, అదే విధముగా నేను పై దుఆలతో జోడిస్తున్న ఈ దుఆను అనగా 100 రబ్బికుల్లి షైయిన్ ఖాదిముక రబ్బి ఫఅఫుజ్‌ని వన్‌సుర్‌ని వర్‌హమ్‌ని ను చదివినచో, ఈ రోజులలో ప్రత్యేకించి చదివినచో, ఆ తరువాత సాధారణముగా చదివినచో, వారి రహ్మాగారికి ఆ దైవ స్వప్నములో ఈ విధముగా తెల్పడం జరిగింది. ఒకవేళ పైన తెల్పిబడిన విధముగా చదివినచో మీరందరు ఒక సురక్షితమైన కోటలో సురక్షితముగా ఉంటారు. ఆ కోటలోకి షైతాన్ ఎన్నడు ప్రవేశించదు. ఆ కోట గోడలు ఇనుముతో నిర్మించబడి ఉన్నాయి. పైగా ఆ గోడలు ఆకాశమంత ఎత్తుకు చేరుకోని ఉన్నాయి. కావున షైతాన్ ప్రవేశించడానికి ఎలాంటి రంధ్రము ఉండుటకు అవకాశము లేదు.

**(మజ్లిస్ ముషావిరత్ జమాఅత్ అహ్మదియ్య 1968, 5,6,7 ఏప్రిల్ 1968, పేజి 233)**

నేడు షైతాన్ ఎన్నో కారణాలను చూపుతూ మనపై జమాఅత్ పరంగా, సామూహికముగా, వ్యక్తిగతంగా ఈ ప్రపంచంలో దాడులు చేయుటకు ప్రయత్నిస్తున్నది. ఆ దాడుల నుండి కాపాడ బడుటకు ఇదొక్కటే మార్గము. ప్రత్యేకించి దుఆలపై శ్రద్ధ చూపండి. కేవలం జల్సా రోజులలోనే కాకుండా ప్రతిరోజు, నిరంతరముగా దురూద్ షరీఫ్ మరియు దైవ స్మరణలో లీనమై ఉండవలెను. వీటిని మన జీవిత భాగములుగా చేసుకోవలెను. ఈ దుఆలను ప్రతి ఒక్కరు పిల్లలు, పెద్దలు, స్త్రీలు, పురుషులు అందరు శ్రద్ధతో తప్పకుండా చదువుటకు ప్రయత్నించ వలెను.

మరొక విషయం ఏమిటనగా ఇచట అనేక విజ్ఞాన, శిక్షణా, ఆధ్యాత్మిక పరమైన ప్రగతిని పెంపొందించుటకు ఉపన్యాసాలు చేయబడుతాయి. వాటిని కూడ శ్రద్ధగా వినండి. ఆయా ఉపన్యాసాలను వింటూ అల్లాహ్ సన్నిధిలో వాగ్దానాలు చేయండి!. అతని నుండి సహాయాన్ని ఆర్జించండి. ఓ అల్లాహ్ ! మేము సత్సంకల్పంతో నీ మసీహ్ పిలుపు మేరకు మా మనస్సులను పరిశుభ్రపర్చుకొనుటకు ఇక్కడికి వచ్చాము. కాని ఈ పరిశుభ్రతను మేము మా బలంతో చేసుకోలేము. అందుకే మేము నీ సహాయాన్ని కోరుతున్నాము. ఒకవేళ నీవు ఇయ్యాక నస్తయీన్ అనే దుఆను ఆలకిస్తూ కూడ మాకు సహాయం చేయనిచో మేము నీ ప్రార్థనల ప్రామాణికములను చేరుకోలేము. మరల ఇలా దుఆ చేయండి!. ఓ మా అల్లాహ్! ఓ మా ప్రియమైన దేవుడా! నీపై ఒట్టువేసి వేసి నిన్నే అడుగుతున్నాము. మమ్ములను చెడిపోకుండా కాపాడుము. ఏ సత్సంకల్పముతో మేము ఇక్కడ ఏకమయ్యామో, వాటిలో నుండి మాకు అసంఖ్యాముగా అనుగ్రహించుము. నీ అనుగ్రహాలను మాపై కురిపించుము. ఎందుకనగా నీ అనుగ్రహం లేనిదే మేము ఏమి చేయలేము. మా మనస్సులను ఎంతగా పరిశుభ్రపర్చుము అనగా మేము వినువాటి నుండి కేవలం విజ్ఞానం, విధానాల అభిరుచిని ఆస్వాదించడమే గాకా, వాటి శిక్షణా, ఆధ్యాత్మిక ప్రామాణికాల ఉన్నత స్థాయికి కూడ చేరువాలను చేయుము. వాటి ద్వారా నీ అనుగ్రహాన్ని పొందువారలను చేయుము. వాటిని మా జీవితపు భాగములుగా మార్చుము. వాటికి అనుగుణముగా నడుచుకొనువారలను చేయుము. మా సంతానంలో కూడ ఈ ప్రమాణికాలను కొనసాగించువారలను చేయుము. మొత్తానికి ఇలా మనం ఒక సత్సంకల్పంతో జల్సా కార్యక్రమాల నుండి ప్రయోజనాలను పొందుటకు ప్రయత్నించినచో, దుఆలు చేసుకుంటూ వాటిని మన జీవితంలో ఆచరించుటకు ప్రయత్నించినచో అప్పుడే మనం మన జీవితంలో ఒక మార్పును తీసుకరాగలము. అదే విధముగా ఏ మార్పును తీసుకరావడం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించారో ఆయా మార్పును తీసుకవచ్చిన వారిలో మనం పరిగణించబడుతాము. ఫలితముగా మనం కూడ ప్రపంచంలో మార్పును తీసుకవచ్చిన వారలము అనబడుతాము. లేనిచో నేడు ప్రపంచీకులు ఏ విధముగానైతే ఆటలు, పాటలలో, మునిగి తేలుతున్నారో, మరియు వినాశనం వైపు వెళ్ళుచున్నారో, నేను ముందుగా తెల్పినట్లుగా షైతాన్ నలు వైపుల నుండి దాడులు చేయుటకు ప్రయత్నిస్తున్నది. వాటి నుండి మనం కాపాడుకోలేము. ఒకవేళ మనం కూడ వాటిలో మునిగిపోయినచో తమను కాపాడేవారు, ప్రపంచాన్ని కాపాడే వారు ఎవరు ఉందరు. మనం కూడ ప్రపంచీకులతో పాటు మునిగిపోయేవారిలో కలిసిపోతాము. కావున ఇది చాలా భయంకరమైన స్థితి. ఒక అహ్మదీ ఎల్లప్పుడు చింతించవలెను. ఎల్లప్పుడు ఈ క్రింది విషయాలను పరిశీలించుకుంటూ ఉండాలి. అనగా నేను నా లక్ష్యమును సాధించవలెను, నా జీవిత పరమార్థమును పొందవలెను, నా బైఅత్ ఉద్దేశములను పూర్తి చేయవలెను. అదే విధముగా నేను ఏ లక్ష్యాల కోసమైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చేతిపై బైఅత్ చేశానో, వాగ్దానం చేశానో, వాటిని సాధించుకొనుటకు శక్తి సామర్థ్యముల మేరకు ప్రయత్నిస్తాను అని పాటుపడాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జల్సా లక్ష్యాలలో ఒక లక్ష్యమును గూర్చి ఇలా తెలిపారు. "ఏకమయ్యేవారు పరస్పరం పరిచయాలు చేసుకోవాలి. అనగా ఒకరి పట్ల మరొకరు ప్రేమతో, అనురాగాలతో కలిస్తూ పరిచయాలను పెంచుకోవాలి. "

**(షహాదతుల్ ఖుర్‌ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పేజి 394)**

ఒకవేళ మనం ఈ హక్కును నెరవేరుస్తూ ఆ లక్ష్యాన్ని సాధించుటకు ప్రయత్నించినచో అప్పుడే మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఆశించినట్లుగా నిజమైన జమాఅత్ సభ్యులుగా పరిగణించబడుతాము. కావున ఈ రోజులలో సత్సంబంధాలను పెంచుకోవడం, జమాఅత్ సభ్యులు పరస్పరం సలాంలు తెల్పుకోవడం, చాలా ఎక్కువగా దుఆలు చదవడం, గతంలో ఏర్పడినటు వంటి అనుబంధాలను ఇంకా ఎక్కువ పటిష్టముగా మార్చుకోవడం కోసం తప్పకుండా ప్రయత్నించాలి. ఒకవేళ ఏదేని కారణంతో ఏ విధమైన కోపతాపాలు ఏర్పడినచో వాటిని కూడ దూరం చేసుకోవడానికి ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించవలెను. అంతేగాని అనవసరపు విషయాలతో కాలం గడపడం వంటి వాటిని వీడి ప్రేమానురాగాలతో కూడిన వాతవరణాన్ని నెలకొల్పుటకు

ప్రయత్నించవలెను. కేవలం తగాదాలు, దూషణల నుండి కాపాడుకోవడమే కాకుండా , అనగా తమ పూర్వ తగాదాలు మరియు దూషణల నుండి ఒకరు మరొకరిని క్షమాపణలు కోరుతూ, మన్నించుకుంటూ, వ్యక్తి గత అహంకారాల నుండి బయట పడుటకు ప్రయత్నించాలి. ఎన్నో ఫిర్యాదులు నాకు అందుతున్నాయి. చిన్న చిన్న విషయాలకే ప్రజలు కొట్టుకుంటు ఉంటారు. ఆపై జమాఅత్‌కు తలవంపులు తీసుకవస్తారు. ఈ విషయాలను గూర్చి అనేక సార్లు నచ్చజెప్పడం జరిగింది. గత యుకే జల్సాలో కూడ ఈ విషయాలను గూర్చి చెప్పడం జరిగింది. కావున ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధ వహించండి. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు కొందరిని తప్పని పరస్థితులలో జమాఅత్ గౌరవం కొరకు, జమాఅత్ ప్రతిష్ట కొరకు అట్టి వారిని శిక్షించడం కోసం జమాఅత్ వ్యవస్థల నుండి దూరం చేయడం జరుగుతుంది. అలా శిక్షించడం వలన తరువాత బాధ కల్గుతుంది. సంతోషంతో ఎవరిని శిక్షించడం జరుగదు.

కావున ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మనం జమాఅత్ గౌరవాన్ని కాపాడుటకు ప్రయత్నించాలి. జమాఅత్ వ్యవస్థ మరియు వర్తమాన ఖలీఫా ఎవరినైన శిక్షించినచో అది కూడ జమాఅత్ గౌరవ మర్యాదలను కాపాడడం కోసమే అని గమనించాలి. ఎందుకనగా జమాఅత్ గౌరవమే అన్ని బంధాలపై ప్రాధాన్యతను కల్గి ఉంటుంది. ఒకవేళ హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో నిజమైన అనుబంధంను కల్గియున్నచో తమ చేష్టలకు సిగ్గుపడుతూ, ఇరువురి మధ్య ఏర్పడినా దూరాలను, అంతరాలను చెరిపివేసుకుంటూ ప్రేమానురాగాలతో మరల కలిసిపోవడానికి ప్రయత్నించాలి. అంతేగాకా ప్రేమపూర్వక సత్సంబంధాలను నెలకొల్పుకోవాలి. మొత్తానికి ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంకు అనుగుణముగా నడుచుకొనువారలము కావలెను. అనగా ఒక ముసల్మాను మరొక ముసల్మానుడికి చేతితో గాని, నోటితో గాని ఏ విధముగాను బాధించకూడదు.

**(సహీ బుఖారి, కితాబుల్ ఈమాన్ బాబుల్ ముస్లిమ్ మన్ సలమల్ ముస్లిమీన్ మిన్ లిసానిహీ వ యదిహీ హదీస్ 10)**

మరల ఈ రోజులలో ప్రత్యేకించి అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం కోసం ఏకమైనాము. కావున అల్లాహ్ ముందు మోకరిల్లుతూ, అతనితో దుఆలు చేస్తూ ఉండవలెను. సంపూర్ణ విశ్వాసంతో అల్లాహ్‌ను స్మరించుకుంటూ ఉండవలెను. పూర్తి విధేయతతో అల్లాహ్ తాలా చూపిన మార్గములలో నడవవలెను. అలా చేసినచో ఎన్నడు కూడ జమాఅత్ వ్యవస్థ నుండి బయటికి వెళ్ళే పరిస్థితులే ఏర్పడవు.

ఒకవైపు మనం ఆకాశంపై హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి జమాఅత్‌లో పరిగణించబడాలని ప్రయత్నిస్తుంటాము, మరోవైపు హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరియు హుజూర్ (అ) గారి ఖలీఫాలు ఏర్పాటు చేసిన జమాఅత్ వ్యవస్థల నుండి బయటికి వెళ్ళుచున్నాం. ఇది ఎలా సాధ్యమవుతుంది?. ద్వంధ వైఖరిని ప్రదర్శిస్తున్నాము. సత్సంకల్పంతో అల్లాహ్ ముందు మోకరిల్లువారు ఎన్నడు ఇలా ద్వంధ వైఖరిని ప్రదర్శించరు. కావున ఈ రోజులలో మనస్సులో ఉన్నటు వంటి ఈ మలినములను దుఆల ద్వారా మరియు సంస్కరణల ద్వారా కడిగి శుభ్రపర్చుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ మనకు కల్పించిన ఈ అవకాశమును సద్వినియోగపర్చుకోవలెను. ఒకవేళ సంస్కరణ సంకల్పంతో జల్సాలో పాల్గొన్నచో, జాతరగా భావించి పాల్గొనక పోయినచో హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా అనగా ఈ జల్సా ఎలాంటి జాతర కాదు. (షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్, సంపుటి 6, పేజి 395) నిశ్చయముగా మనస్సులో ఉన్నటు వంటి మలినము కడుగబడుతుంది.

కొన్ని సార్లు రోజువారి జీవితంలో మరియు జల్సా తదుపరి రోజులలో కూడ పదవి దారులతో ఒక సాధారణ అహ్మదీ తగాద పడుతుంటాడు, దూషిస్తుంటాడు. ఇలాంటి పరిస్థితులలో జల్సా ఉద్దేశం ఏమిటి? అనే విషయాన్ని కనుక మనస్సులో నాటుకున్నట్లయితే ప్రతి అహ్మదీ తన పూర్వపు తగువులాటలను ముగించుకొనుటకు ప్రయత్నిస్తాడు. ఒకవేళ ఈ స్థితిలో ఎవరైన దురుసుగా ప్రవర్తించినచో ఆ అలవాటును కూడ దూరం చేసుకోవడానికి ప్రయత్నించాలి. పదవి దారులు మరియు జల్సాలో సేవలందించువారు అందరు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మనం ఎల్లప్పుడు ఉన్నతమైన గుణగణాలను ప్రదర్శిస్తుండాలి. అల్లాహ్ తాలా కొరకు తమ వ్యక్తి గత అహంకారాలను, ఈర్ష ద్వేషాలను దూరం చేసుకుంటూ, సోదరులవలే కలిసి ఉంటామని మనం వాగ్దానం చేసినట్లుగా ఆ వాగ్దానంను నెరవేర్చి చూపుటకు ప్రయత్నించాలి. డ్యూటీ చేయువారి నుండి ఉత్తమమైన సుగుణాలు అధికముగా ప్రదర్శించబడాలి. ఎందుకనగా సేవకులైనందుకు మరియు పదవి దారులైనందునకు ఎక్కువ బాధ్యత వీరిపైనే ఉంటుంది. అందుకే వారిలో తట్టుకునే సామర్థ్యం కూడ ఎక్కువగా ఉండాలి. ఒకవేళ ఎవరైన బాధించినా కూడ తట్టుకోవడానికి ప్రయత్నించాలి. అంతేగాని పోటిపడుతూ ఎదుటి వ్యక్తికి దురుసుగా సమాధానం ఇవ్వకూడదు. ఒకవేళ మీరు ఇలా నడుచుకున్నచో అదే మీ ఉత్తమమైన సుగుణం అనబడుతుంది. ఫలితముగా ఇతరులకు కూడ ఆదర్శంగా నిలుస్తారు. కావున పదవి దారులు తమను తాము పదవి దారులుగా కాకుండా సేవకులుగా భావించుకోవలెను. ప్రతి స్వచ్ఛంద సేవకుడు కూడ తనను తాను సేవకుడిగా భావించుకోవలెను. జమాఅత్ సభ్యులు కూడ పదవి దారులను జమాఅత్ వ్యవస్థను కొనసాగించుటకు వర్తమాన ఖలీఫా సేవకులుగా నియమించారని భావించినచో ఆ అనుబంధాలు ఎల్లప్పుడు ప్రేమానురాగాలతోనే ముందుకు వెళ్ళుతాయి. ఆపై వారు వర్తమాన ఖలీఫా ఆధ్వర్యంలో ప్రపంచంలో శాంతి, సమారస్యములతో కూడిన నిజమైన సందేశాన్ని చేరవేయు వారిగా నిలుస్తారు. ప్రపంచంలో ఒక విప్లవాన్ని సృష్టించువారిగా నిలుస్తారు. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అవతరణ లక్ష్యాన్ని పూర్తి చేయువారు అవుతారు. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనలను నడిపించాలను కున్న మార్గంలో నడిచిన వారు అవుతారు. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు మార్గదర్శకం చేసిన ప్రామాణికాలను పొందిన వారవుతారు.

హుజూర్ (అ) మరొక చోట ఇలా తెలిపారు. "ఓ అదృష్టవంతులారా! మీ మోక్షం కొరకు నాకు అనుగ్రహించబడిన బోధనలను ఉత్సాహంతో స్వీకరించుము. " అనగా మీరు అదృష్టవశాత్తు ఒక అడుగు ముందుకు వేశారు. మీరు భాగ్యవంతులు. అందుకే మీరు నన్ను స్వీకరించారు. నా బైఅత్ చేశారు. కాని ఇప్పుడు మీరు ఈ బోధనలను మీ జీవిత భాగములుగా చేసుకోండి. అప్పుడే మీ భాగ్యము ఇంకా మేరుగుపడుతుంది. ఇలా తెలిపారు. " మీరు అల్లాహ్‌ను ఏకేశ్వరుడిగా, సాటి లేని వాడిగా స్వీకరించుము. అతనికి మరెవరిని కూడ సాటిని కల్పించకుము. భూమండలంపై, ఆకాశంలో కూడ. " మరల ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా సామాగ్రిని వినియోగించడాన్ని తప్పుపట్టడం లేదు. " నిస్సందేహముగా ప్రాపంచిక సామాగ్రిని జీవనం కొరకు వినియోగించవచ్చును. " కాని ఎవరైతే అల్లాహ్‌ను వీడి కేవలం సామాగ్రిపైనే నమ్మకాన్ని పెంచుకుంటాడో అతడు విగ్రహారాధకుడు అనబడుతాడు. మనోపవిత్రతలేనిదో మోక్షం లేదని అల్లాహ్ తాలా అనాధిగా తెల్పుతూ వస్తున్నాడు. కావున మీరు పవిత్రమైన మనస్సు కల్గినవారు కండి. మనోవాంచలు, కోపతాపాల నుండి దూరముగా ఉండండి. మోహపరమైన మనస్తత్వంలో అనేక మలినాలు, దుర్గాంధాలుంటాయి. వాటిలో గర్వం అనేది అత్యంత దుష్టమైన మలినము. ఒకవేళ గర్వం అనేది లేకపోయినచో ఎవరు కూడ అవిశ్వాసులుగా మిగిలిపోరు. కావున మీరు సహృదయులుగా మారండి!. స్వర్గధామపు మార్గములను చూపుతామని మీరు ప్రజలకు తెలియజేస్తుంటారు. కావున ముందుగా మానవజాతిపై సాధారణమైన సానుభూతిని చూపించండి!. " అనగా ఇస్లాంయే అసలైన మోక్ష మార్గపు ధర్మమని, దీని ద్వారనే అల్లాహ్ సామిప్యత లభిస్తుందని మనం ప్రచారం చేస్తుంటాము. అలా ప్రజలకు మనం స్వర్గధామ మార్గములను గూర్చి ప్రచారం చేస్తుంటాము. హుజూర్ (అ) ఇలా తెలిపారు. మానవజాతి పట్ల సానుభూతిని చూపండి!. ఎందుకనగా మీరు వారికి స్వర్గమార్గమును చూపుతామని ప్రచారం చేస్తున్నారు. " కావున ఈ కొన్ని రోజుల ప్రపంచ జీవితంలో వారి చెడును కోరుకున్నచో మీరు చేస్తున్న ఈ ప్రచారం ఎప్పుడు నిజమవుతుంది?.దేవుని హక్కులను దైవభక్తితో చెల్లించండి. ఎందుకనగా మీరు వాటి విషయంలో ప్రశ్నించబడుతారు. నమాజ్‌లలో కూడ ఎక్కువ దుఆలు చేయండి. తద్వారా అల్లాహ్ తాలా మిమ్ములను తన వైపు ఆకర్షించుకోనును. మీ హృదయాలను పరిశుభ్రము చేయును. ఎందుకనగా మానవుడు బలహీనుడు. అల్లాహ్ తాలా యొక్క శక్తితోనే ప్రతి చెడు దూరమవుతుంది. " మరల ఇలా తెలిపారు. "మానవుడు అల్లాహ్ తాలాతో శక్తిని పొందనంత వరకు అతడు ఏ చెడును తన నుండి దూరం చేసుకోలేడు. ఇస్లాం అనగా కేవలం పేరుకు మాత్రమే మీరు మీరుగా కలిమాను చదవడం కాదు. వాస్తవానికి ఇస్లాం యొక్క అర్థమేమనగా మీ ఆత్మలు అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లవలెను. ఫలితముగా అల్లాహ్ మరియు అతని ఆదేశాలు అన్ని కోణాలలో మీ ప్రాపంచిక జీవితంలో ప్రాధాన్యతను సంతరించుకోవలెను. "

**(తజ్కిరతు షహాదతైన్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 63)**

అనగా మీరు ధర్మమునకు ప్రాపంచికతపై ప్రాధాన్యతను ఇవ్వండి. మొత్తానికి హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిర్దేశించిన ప్రామాణికం ఇది. ఈ ప్రామాణికాన్ని తమలో ఎర్పర్చుకోవడానికి, ఆ స్థాయికి చేరుకోవడానికి ప్రయత్నించాలి. మనస్సులో ఉన్నటు వంటి ఈర్ష మరియు పగలను వీడనాడవలెను.

ఇది చాలా మంచి సందర్భము. ఈ రోజులలో ఇటువైపు ప్రత్యేకమైన శ్రద్ధను చూపవలెను. తమను తాముగా పరీక్షించుకొనుట వైపు ఆసక్తిని కనబర్చుకోవలెను. హుజూర్ (అ) తెల్పినట్లుగా గర్వంను వీడవలెను. ఎందుకనగా ఈ గర్వమే అవిధేయులుగా మార్చుతుంది. గర్వితులే ప్రవక్తలను తిరస్కరించారు. అహంభావితులే జమాఅత్ వ్యవస్థకు వ్యతిరేకముగా ఉసిగొల్పుతుంటారు. ఫలితముగా జమాఅత్ వ్యవస్థ అట్టి వ్యక్తులకు వ్యతిరేకముగా నిలబడుతుంది. ఈ గర్వమే ఒకరిని మరొకరితో పోట్లాడునట్టు చేస్తుంది. గర్వితులే తమ స్థాయిని వ్యక్తపర్చుటకు అహంకారంను ప్రదర్శిస్తుంటారు. అందుకే గర్వంను పూర్తిగా విడనాడవలెను. ఆ తరువాత దేవుని ప్రాణుల పట్ల సానుభూతిని చూపమని ఆదేశించడమైనది. ఇక్కడికి ప్రతి జల్సాకు ప్రజలు వస్తుంటారు. మన జల్సాల వలన ప్రజలు ప్రభావితులవుతారు. మన పరిసరాలను చూసి ప్రభావితులవుతారు. ఎందుకనగా ఆ సమయంలో వారికి ఒక అద్భుత దృశ్యం కనువిందు చేస్తుంది. అదేమనగా అహ్మదీయులు ఎంతో వినమ్రతతో తమ అతిథులకు సేవలు చేస్తుంటారు. ప్రేమానురాగాలతో కలిసి మెలసి ఉంటారు. ఇది ఒక మౌన ప్రచారంగా నిలుస్తుంది. ఇట్టి మౌన ప్రచారం వైపు నేను పదే పదే మీలో ఆసక్తిని పెంచుతున్నాను. ఈ ప్రచారమే ప్రజల మనస్సులో అహ్మదియ్య సందేశ వాస్తవాన్ని అర్థం చేసుకోవడానికి కారణమవతుంది. అక్కడ మీ జల్సాలో కూడ అనేక దేశాల నుండి అతిథులు వచ్చారు. ప్రతి సంవత్సరం వలే ఈ ప్రజలు కూడ మంచి ప్రభావంను తీసుకవెళ్ళుతారని నేను ఆశిస్తున్నాను. ఇందుకు షరతు ఏమిటనగా, మీరు కూడ మీ సత్ప్రవర్తనను ప్రదర్శించుటకు ప్రయత్నించవలెను. మీ మాటలు మరియు ఆచరణలు రెండు ఒకటై ఉండాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఇస్లాం బోధనలకు అనుగుణముగా నడుచుకుంటూ ఉండాలి. ఎంతో వినయం, వినమ్రతతో అల్లాహ్ ఆస్థానంలో మోకరిల్లుతూ జల్సా యొక్క లక్ష్యమును సాధించుటకు ప్రయత్నించవలెను. ఆ లక్ష్యము నిష్టాపరతను అలవర్చుకోవడం. ఫలితముగా సత్కార్యములు చేపట్టు భాగ్యము లభిస్తుంది. ఇది సాధ్యమైనప్పుడే మన ప్రచార కార్యక్రమాలు కూడ సఫలీకృతమవుతాయి.

నేటి రోజులలో ఇస్లాంకు వ్యతిరేకముగా, ముసల్మానులకు వ్యతిరేకముగా చాలా రకాలుగా చర్చలు కొనసాగుతున్నాయి. ఒకవేళ వారు ఇక్కడి పరిసరాలలో ఉన్నటు వంటి ప్రేమానురాగాలను, సోదరభావంను చూసినచో, మన ఉన్నతమైన సుగుణాలను చూసినచో, అల్లాహ్ తాలాతో మనకు ఉన్నటు వంటి అనుబంధాలను చూసినచో ముసల్మానులు తప్పుడు పనులు చేస్తారు, ముసల్మానులు తప్పుడు బోధనలు బోధిస్తారు అని వారి మెదడులలో ఉన్నటు వంటి అనుమానాలు, సంశయాలు దూరమవుతుంటాయి. కావున ఈ రోజులలో తమ వాక్కులు, వ్యవహారశైలితో శాంతిసామర్యతలు కల్గిన పరిసరాలను ఏర్పాటు చేసినచో, ఒకవిధముగా చెప్పదలచినచో ఆ శైలిని శాశ్వితమైన జీవన భాగంగా మల్చుకున్నచో వాటి ఫలితముగా ప్రపంచంలో ఒక గొప్ప ప్రభావం స్థిరపడుతుంది. ప్రజలు కూడ ఇస్లాం యొక్క సరైన బోధనలను అనుసరించు వారు వీరే అని, ఇస్లాం యొక్క సరైన ఈ బోధనలే ప్రపంచంలో వాస్తవమైన శాంతి సామరస్యతలను నెలకొల్పుతాయి అని గ్రహిస్తారు. ఇది మౌన ప్రచారం. ఎలాంటి లీఫ్‌లెట్స్ లేకుండా, ఎలాంటి ఆధారాలు చూపించకుండా మీరు ప్రచారం చేస్తున్నారు. ఒకవేళ మనం మన జీవితంలో నిజమైన ఇస్లాం బోధనల వాస్తవమైన ఆదర్శమును ప్రదర్శించినచో మనం మన బైఅత్ వాగ్దానంను నెరవేర్చిన వారము అవుతాము. అదే విధముగా మనం ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతను ఇచ్చినప్పుడే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన బైఅత్ మనకు ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. ఫలితముగా కేవలం నామమాత్రపు నినాదాలు చేయువారిగా మనం మిగిలిపోము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఎంతో ఆవేధనతో, బాధతో తమ జమాఅత్ సభ్యులకు హితోపదేశం చేశారు. అందుకు చెందిన ఒక ఉదాహరణను మీ ముందు ప్రస్తావించుతున్నాను. హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ నేను దుఆలు చేస్తాను. ఎప్పటి వరకైతే నాలో ప్రాణం ఉంటుందో అప్పటి వరకు దుఆలు చేస్తూనే ఉంటాను. ఆ దుఆ ఏమనగా, ఓ అల్లాహ్! నా ఈ జమాఅత్ సభ్యుల హృదయాలను పరిశుభ్ర పర్చుము. నీ కరుణా ప్రపూర్ణ హస్తమును చాపుతూ వారి హృదయాలను నీ వైపుకు త్రిప్పుకొనుము. అన్ని దుష్టత్వములను, ఈర్ష్యములను వారి గుండెలలో నుండి దూరం చేయుము. పరస్పరం స్వచ్ఛమైన అభిమానంను అనుగ్రహించుము. ఈ దుఆ ఏదో ఒక సమయంలో తప్పకుండా స్వీకరించబడుతుంది అని నేను నమ్ముతున్నాను. అల్లాహ్ తాలా నా దుఆలను ఎన్నడు వృధా కానివ్వడు. ఆс నేను ఈ దుఆ కూడ చేస్తాను. ” ఇది చాలా హెచ్చరికతో కూడిన విషయం హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ఆс నేను ఈ దుఆ కూడ చేస్తాను. ఒకవేళ నా జమాఅత్‌లో చేరిన ఏ వ్యక్తికి అయినా అల్లాహ్ దృష్టిలో మరియు సంకల్పంలో శాశ్వత దుర్మార్గము ఉన్నచో, అతని కొరకు స్వచ్ఛమైన పవిత్రత, దైవభక్తి పొందే భాగ్యమే లేకున్నచో ఓ సర్వశక్తివంతుడైన అల్లాహ్! ఏ విధముగానైతే నీవు నీ వైపు నుండి అతనిని పంపిస్తావో, అదే విధముగా నా వైపు నుండి కూడ అతనిని పంపించి వేయుము. అతనికి బదులుగా మృధు స్వభావం మరియు నిన్ను కోరుకును నట్టి మరొక వ్యక్తిని తీసుకరా!. ”

**(షహాదతుల్ ఖుర్‌ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పేజి 398)**

ఈ విషయం మనలను కంపింపజేయుచున్నది. ఒకవేళ మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆలకు వారసులము కావాలనుకున్నచో తమలో పవిత్రమైన మార్పును తీసుకరావలెను. లేనిచో హుజూర్ (అ) తెల్పినట్లుగా ఒకవేళ అలా మార్పు కలగనిచో నాతో అతనికి ఎలాంటి సంబంధం ఉండదు. ఎందుకనగా నేను సహృదయులు, సత్కార్యాములు చేయువారితో అనుబంధాన్ని పెంచుకుంటాను. ఈ ఎక్కడైతే మనం సత్కార్యాములు చేయువారలము కావాలని మనకు ఆకాంక్షను కల్పిస్తున్నదో అక్కడే ఒకవేళ మనం సత్కార్యములు చేయనిచో మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం నుండి దూరమై పోతామని హెచ్చరించుచున్నది. కేవలం పేరుకే బైఅత్ చేయువారలము కాకూడదు. బైఅత్ చేసిన తరువాత అల్లాహ్ తాలా అనుగ్రహాలను పొందుటకు బదులుగా అతని ఆగ్రహానికి గురి అయ్యేవారము కాకూడదు. అల్లాహ్ తాలా మనలను ఈ స్థితి నుండి కాపాడుగాకా!.

మరొక విషయాన్ని కూడ నేను మీకు చెప్పదలిచాను. జల్సా రోజులలో సేవలందించే ప్రతి ఒక్కరు, జల్సాలో పాల్గొనే ప్రతి ఒక్కరు పరిసరాలను పర్యవేక్షిస్తూ ఉండాలి. నేడు కొనసాగుతున్న పరిస్థితుల దృష్ట్యా ఏ దుష్టుడైన దుష్కార్యములకు పాల్పడవచ్చును. అందువలన సెక్యూరిటి పరంగా చాలా జాగ్రతగా ఉండవలెను. అల్లాహ్ తాలా ప్రతి ఒక్కరిని అన్ని దుష్టత్వముల నుండి కాపాడును గాకా!. ఈ జల్సా అన్ని శుభములను పొందునదై ఉండునుగాకా!. ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలా రక్షణలో ఉండుదురు గాకా!.

ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా దుఆలు చేస్తూ ఉండండి. తమ దేశం కొరకు కూడ దుఆలు చేయండి. మనం ఎప్పుడైతే స్వచ్ఛతతో అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకుంటామో, అతని ప్రీతిని పొందుటకు ప్రయత్నిస్తామో, ఇస్లాం యొక్క నిజమైన బోధనలకు అనుగుణముగా నడుచుకుంటామో, ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో ఇస్లాం పునరుద్ధరణ కొరకు మరియు ఇస్లాం బోధనలను వ్యాపింప జేయడం కోసం వచ్చిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆకాంక్షను నెరవేర్చు వారమైనచో, ఇలాంటి సత్సంకల్పంను మనం కల్గియున్నచో అల్లాహ్ తాలా తప్పకుండా మన దుఆలను ఆలకిస్తాడు. ఫలితముగా మనం ప్రపంచానికి మార్గదర్శకం చేయువారముగా నిలుస్తాము. జల్సా శుభముల నుండి మనం ప్రయోజనాలను పొందు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్పించుగాకా!. ఈ మూడు రోజులు ప్రత్యేకించి, తదుపరి రోజులలో సాధారణముగా అల్లాహ్ మీ అందరిని తన వైపు నుండి రక్షించుగాకా! తన అనుగ్రహపు వర్షాన్ని కురిపించుగాకా! దుఆలు చేయు భాగ్యమును కల్పించుగాకా!. నేను ప్రవేశపెట్టిన పథకము ప్రకారంగా దురూద్ షరీఫ్‌ను 200 సార్లు, అస్తఘ్‌ఫిరుల్లాహ్‌ను 100 సార్లు, రబ్బికుల్లిషైయిన్ ఖాదిముక రబ్బి ఫహ్‌ఫజ్‌నీ వన్‌సుర్‌ని వర్‌హమ్‌ని ని పఠించుటకు ప్రత్యేక శ్రద్ధను కల్పించుగాకా!. ఈ దుఆలు కేవలం ఈ మూడు రోజుల కొరకు మాత్రమే కాకుండా ప్రతిరోజు పఠించవలెను. ప్రతి అహ్మదీయుడు నిరంతరం పఠించవలెను. తల్లులు తమ పిల్లలతో చదువించవలెను. అల్లాహ్ తాలా ఇట్టి భాగ్యమును అందరికి కల్పించుగాకా!.

అక్కడ ప్రదర్శనశాలను నిర్వహిస్తున్నట్లు జల్సా నిర్వాహక కమిటి వారు నాకు వ్రాసి పంపారు. ప్రదర్శనశాలను చూడమని మీరు ప్రకటించండి అని నన్ను కోరారు. అందువలన ఆయా ప్రదర్శనల వైపు మీకు ఆసక్తిని కల్పిస్తున్నాను. మీరు ఆ ప్రదర్శనలను తప్పకుండా చూడండి. వాటి నుండి ప్రయోజనాలను పొందండి. తద్వారా అల్లాహ్ తాలా అనుగ్రహాలు మనపై ఏ విధముగా కురుస్తున్నాయో మీకు కూడ అర్థమవుతుంది. అల్లాహ్ తాలా ఇందుకు కూడ భాగ్యమును కల్పించుగాకా!. ఈ రోజులలో ప్రత్యేకించి జర్మనీ వారిని నేను చూస్తున్నాను. వారు చాలా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాషా అల్లాహ్. మీరు దుఆల వైపు, అల్లాహ్‌ను స్మరించుట వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చండి. అల్లాహ్‌తాలా అన్ని విధాలుగా శుభములను కల్పించుగాకా!. ఆమీన్.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంక్షిప్త జీవిత చరిత్ర.

మన ప్రియతమ నాయకులు, ప్రవక్తల యజమాని మరియు మానవుల ఉత్తముడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా భవిష్యవాణి చేశారు. ముస్లిములపై ఇటువంటి కాలం కూడ వచ్చును. విశ్వాసం ఆకాశ నక్షత్రములపైకి వెళ్ళినప్పుడు అనగా భూమి విశ్వాసంతో ఖాళీ అయిపోవును. ధర్మము రెండు వర్గములలో విభజించుకపోవును. ప్రతి విధమైన చెడు వాటిలో ఏర్పడును. పండితుల పరిస్థితి వారు ప్రజల సన్మార్గమునకు బదులుగా వారి దుర్మార్గపు వారిలో ఆశాంతి, ఉపద్రవము రేకెత్తించుటకు మరియు వారి మధ్య హత్య ఉద్ధాంతములకు కారణమయ్యేంతగా దిగజారిపోవును. కాని దీనితో పాటు వారు (స) ధర్మమునకు శుభవార్తను కూడ ఇలా ప్రస్తావించారు. దాని వసంత దినములు కూడ ఖచ్చితముగా తిరిగి వచ్చును. ఆకాలము ఇమామే మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ కాలమై ఉండును. అప్పుడు విశ్వాసంను మళ్ళీ భూమిపై స్థిరపర్చడం జరుగును. వారు (స) ఇలా ఉపదేశించారు. ఖైఫ అన్‌తుం ఇజా నజల ఈసా ఇబ్నే మరియమ ఫీకుమ్ వ ఇమామకుం మిన్‌కుం.

**(బుఖారి, కితాబుల్ అన్బియ, బాబ్ నుజూలే ఇసా ఇబ్నే మరియం సంపుటి 2, పేజి 336)**

హజ్రత్ అబూహురైర (రజి) ఉల్లేఖనం ప్రకారము ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు. మీలో ఇబ్నే మరియం అవతరించినప్పుడు మీ పరిస్థితి ఏమై ఉండును. వారు మీకు ఇమామ్ అయి ఉండును. మీలో నుండి అయ్యి ఉండును. అన్ని వర్గములు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి ఇంకా పూర్తి కాలేదని అంటున్నాయి. కాని జమాఅతే అహ్మదియ్య హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానిని మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్ రూపంలో పూర్తి చెందినదని సంపూర్ణముగా విశ్వసిస్తుంది.

సయ్యిద్నా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను అల్లాహ్ తాలా ఈ కాలపు ఇమాం మసీహ్ మరియు మహ్దీగా చేసి అవతరింపజేశాడు. కొన్ని వందల సంవత్సరాల ఒక పొడి సంవత్సరము తరువాత ఒక సంవత్సరము ఒక ప్రవక్త తన ముఖమును చూపించాడు. కాని దాసులపై విచారము! ఏమనగా ఎప్పుడు కూడ వారి వద్దకు ఎవరైన అల్లాహ్ ప్రవక్త వచ్చినప్పుడు వారు వారిని హేళన చేశారు. మన వ్యతిరేకులు ప్రపంచ వ్యతిరేకతను హేళన మరియు ఎగతాళిని హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మౌవూద్‌ను అబద్ధీకుడు అయ్యే చిహ్నాముగా చేస్తున్నారు. కాని దేవుడు వాటిని మరి వారి యొక్క నిజాయితికి చిహ్నాముగా చేస్తున్నాడు. అల్లాహ్ తాలా సత్యమైన ప్రవక్త యొక్క ఒక చిహ్నాము. వారు తమ ప్రచార కార్యములో ఖచ్చితముగా సఫలమగుదురని మరియు యావత్ ప్రపంచ వ్యతిరేకత వారిని ఏమియు చేయలేదని తెలుపాడు. ఈ విధముగా అల్లాహ్ తాలా ఉపదేశిస్తున్నాడు. **"ఖతబల్లాహు లా అఘ్లిబన్నా అనా వరసూలిహి ఇన్నల్లాహ్ ఖవియ్యున్ అజీజ్"** ( ముజాదిలా: 21) అనగా " అల్లాహ్ మరియు అతడి ప్రవక్తలు ఖచ్చితముగా విజయం సాధించుదురని అల్లాహ్ తాలా వ్రాసిపెట్టాడు. నిశ్చయముగా అల్లాహ్ తాలా శక్తి మంతుడు మరియు విజయం కలవాడు. "

ఈ వ్యాసములో రెండు పుస్తకములు సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ యం.ఏ (రజి) రచించిన సిల్ సిలా అహ్మదియ్య మొదటి సంపుటి మరియు అహ్మదియ్య చరిత్రకుడు మౌలానా దోస్త్ ముహమ్మద్ షాహిద్ సాహెబ్ గారు రచించిన హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దీ మౌవూద్ అలైహిస్సలాం నుండి సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చరిత్ర చాలా సంక్షిప్తముగా ప్రవేశపెట్టబడును.

| | |
|---|---|
| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**<br>**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**కుటుంబ స్థితి గతులు:-**

సయ్యిద్నా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలం మసీహ్మ ఔవూద్ వ మహ్దీ మౌవూద్ ప్రముఖ ఇరాని తెగ బర్లాస్ యొక్క నేత్రము మరియు జ్యోతి ఉండెను. తమ వంశము రాజవంశము అయి ఉండెను. వారి మూల పూర్వీకుడు మిర్జా హాది బేగ్. అతడు 1530 వ సంవత్సరములో తన కుటుంబముతో సహా పంజాబ్‌లో ప్రవేశించి ఖాదియాన్ ఆదర్శ ప్రభుత్వమును స్థాపితం చేశారు. అది 1802 వరకు స్థిరముగా ఉన్నది. చివరికి దీనిపై వారి తాతాగారు మిర్జా అతా ముహమ్మద్ సాహేబ్ కాలంలో సిక్కులు ఆక్రమించుకున్నారు. మరియు వారి కుటుంబీకులకు కపూర్తల ప్రభుత్వంలో ఆశ్రయం తీసుకోవలసి వచ్చింది. మహారాజ రంజిత్ సింగ్ కాలంలో మళ్ళీ ఖాదియాన్ రావడం జరిగింది. వారి తండ్రి గారు హజ్రత్ మిర్జా గులాం ముర్తాజా గారికి తమ సామ్రాజ్యం నుండి 5 గ్రామములు తిరిగి లభించినవి.

**జననం:-**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ చిరాఘ్ బిబి సాహిబా పవిత్ర గర్భము నుండి క్రీ॥ శ॥ 13 ఫిబ్రవరి 1835 ప్రకారము 14 షవ్వాల్ 1250 హిజ్రి సం॥లో ఖాదియాన్‌లో శుక్రవారం రోజున ఫజర్ నమాజ్ తరువాత జన్మించారు. హజ్రత్ మసీహ్ నాస్రి (ఏసుక్రీస్తు) విధముగా వీరి జననంతో కూడ చమత్కార విధానము ఉండెను. ఎందుకనగా వీరు (అ) మోహియోద్దిన్ ఇబ్నే అరబి రహ్మ, భవిష్యవాణి ప్రకారం కవలలుగా జన్మించారు.

**పవిత్ర బాల్యం, విద్యా, మరియు ముస్తఫా ధర్మము:-**

వారు (అ) ఇలా ఉపదేశించారు. ప్రారంభము నుండే దేవుడి గృహాము నా యొక్క స్థావరము. నీతి మంతులు నా సోదరులు, దైవ స్మరణ నా సంపద, మరియు దైవ సృష్టి నా కుటుంబం అయి ఉంది. ఒక మహాత్ముడు మరియు అల్లాహ్ మిత్రుడు మౌల్వీ గులాం రసూల్ సాహేబ్ గారు వీరిని బాల్యంలో చూసినప్పుడు అనుకోకుండా ఇలా ఉపదేశించాడు. బహుశా ఈ కాలంలో ఎవరైన ప్రవక్త అయినచో ఆ ప్రవక్తృత్వమునకు ఈ బాలుడు అర్హుడు.

6,7సంవత్సరముల వయస్సులో వారు ఖాదియాన్‌లో ఒక హన్‌ఫీ మహానీయుడు ఫజ్లే ఇలాహి సాహేబ్ ద్వారా ఖుర్‌ఆన్ కరీం నేర్చుకున్నారు. మరియు కొన్ని ఫార్సీ పుస్తకములను చదువారు. దాదాపు 10 సంవత్సరములు అయినప్పుడు ఒక అహెలే హదీస్ పండితుడు మౌల్వీ ఫజల్ అహ్మద్ సాహేబ్ గారు ఎంతో శ్రద్ధ కృషితో సర్ఫ్ యొక్క కొన్ని పుస్తకములను మరియు నౌహ్ నియమాలు చదివించారు. 17,18 సం॥లో బటాలాకు సంబంధించిన ఒక షియా పండితుడు మౌల్వీ గుల్ అలి షా సాహేబ్ ద్వారా వారు నహ్‌ద్, తర్క శాస్త్రము మరియు పరిజ్ఞానము తదితర ఆచరణాలలో గల జ్ఞానములు పొందినారు. మరియు వైద్య పుస్తకములు వారి తండ్రి గారి ద్వారా పొందినారు. విద్యా సమయములో తొలిసారి వారు (అ) స్వప్నంలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ధర్శించు భాగ్యమును పొందినారు. వారు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైఁహి వసల్లం పై కప్పుకు దగ్గరగా చేరుకునేంత ఎత్తుకు చేరుకొనుటను మరియు వారి (స) పవిత్ర ముఖము సూర్యుడి మరియు చంద్రుని యొక్క కిరణములు పడుతున్నట్లుగా, మెరుస్తున్నట్లుగా చూశారు.

**సియాల్కోట్‌లో ఇస్లాం ప్రచారం:-**

1864 నుండి 1867 వరకు వారు సియాల్కోట్‌లో ఉద్యోగ రీత్య నివాసమున్నారు. వారి అధిక సమయం ఖుర్‌ఆన్ పారాయాణం ప్రార్థనలలో గడుపుట సృష్టి సేవ మరియు ఇస్లాం ప్రచారంలో గడిచేది. క్రైస్తవులు పంజాబ్‌ను మరియు ముఖ్యముగా పంజాబ్‌లోని సియాల్కోట్‌ను క్రైస్తవ మతమును ప్రకశింప జేయుటకు ప్రాధాన కేంద్రముగా ఏర్పాటు చేశారు. హజ్రత్ అఖ్దస్ ఇక్కడ ఇస్లాం ప్రచారం మరియు క్రైస్తవ మత ఖండనకు ఉత్సాహభరిత యుద్ధ రంగమును తెరిచారు.



మరియు ముఖ్యముగా స్కాబ్ ప్రచార కేంద్రము యొక్క గొప్ప పేరు గల సాద్రి బట్లర్‌తో వీరికి పెద్ద పెద్ద భేటీలు జరిగినవి.

**చర్చ నుండి వెనుకంజ మరియు ఆకాశ శుభవార్త:–**

సియాల్కోట్ నుండి తిరిగి వచ్చిన తరువాత వారు (అ) మళ్ళీ ఖాదియాన్ విచ్చేసారు. మరియు ధర్మ జాతి సేవకు చర్యలు కొనసాగించారు. 1868లో బటాలలో వారు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీలతో కేవలం అల్లాహ్ కొరకు చర్చ చేయుటకు నిరాకించారు. మరియు హన్ఫీల ఆందోళన ఉన్నప్పటికి ఖుర్‌ఆన్ మజీద్‌ను ప్రవక్త ఉపదేశములపై ఆధిక్యత గలదని సాధారణ ప్రకటన చేశారు. అప్పుడు దేవుడు దానికి సంతోషం వ్యక్తం చేశారు. మరియు వారితో మీ దేవుడు నీ యొక్క ఈ కార్యముతో సంతోషించాడు మరియు అతడు నీకు చక్రవర్తులు నీ వస్త్రములలో శుభములు వెతికేంతగా చాలా శుభములు కల్పించును.

**కాలముతో ధర్మ యుద్ధం ప్రారంభము:–**

1872వ సం॥లో వారు (అ) ఇస్లాంకు సహాయముగా ఉన్న కాలములో యుద్ధము ప్రారంభము చేశారు. మరియు మన్షూరి ముహమ్మది ఆఫ్ బెంగుళూర్ పత్రిక మరియు ఇతర ముస్లిం ముద్రణలలో వ్యాసములు ప్రచురించుటను ప్రారంభించారు. దాదాపు 1873వ సం॥ ప్రారంభములో వారు పద్యములను సత్య ప్రచారమును మార్గముగా ఎంచుకున్నారు.

**ఉపవాసములతో గొప్ప ప్రారంభము:–**

1875వ సం॥లో వారు 9 మాసముల వరకు ఉపవాసములతో గొప్ప పోరాటం చేశారు. ఇందులో వారికి ఆధ్యాత్మిక లోకమును ఆరోహణము చేయించారు. మరియు గత ప్రవక్తలు మరియు నీతి వంతులు హజ్రత్ అలీ, ఫాతిమా, హజ్రత్ హుస్సేన్ (రజి) కాకుండా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దర్శించు భాగ్యము కల్గింది.

**తండ్రి మరణం తరువాత అధిక సంభాషణల పరంపర:–**

జూన్ 2, 1872లో వారి తండ్రి గారు హజ్రత్ మిర్జా గులాం ముర్తాజా గారు పరమపదించారు. వెంటనే చాలా తీవ్రముగా వారిపై సంభాషణలు మరియు ప్రసంగముల అవతరణ మొదలైంది. ఆ తరువాత వారు సంపూర్ణముగా ఆత్మ సేవ ప్రక్రియలలో నిమగ్నమైనారు. మరియు ముఖ్యముగా ఆర్య సమాజంపై సంపూర్ణ శక్తితో దాడి చేశారు. అందులో ఇస్లాంకు విజయము ప్రాప్తించింది.

**బరాహీనే అహ్మదియ్య ప్రచురణ:–**

1880 నుండి 1884 వరకు వారు పవిత్ర కలముతో బరాహీనే అహ్మదియ్య బ్రహ్మాండమైన పుస్తకము ప్రజల ముందుకు వచ్చింది. దీనితో ఉపఖండము పాక్ మరియు హిందుస్తాన్‌లో తీవ్ర సంక్షోభము నెలకొంది. మరియు భారతీయ ముస్లిములు, ఇతర ధర్మాల భయంకరమైన దాడులతో సగము ప్రాణముతో అలసిపోయారు. ఇస్లామ్ యొక్క బరాహీనే అహ్మదియ్యవంటి బ్రహ్మాండమైన రక్షణతో ఒక నూతన శక్తిని గమనించారు. మరియు ముస్లిమ్ పండితులు, విద్యావంతులు ఉదా॥ అహ్లే హదీస్ అద్వకేట్ అబూ సయీద్ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ, హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ లుధియాన్వీ మౌలాన ముహమ్మద్ షరీఫ్ సాహెబ్ బెంగాలీలు ఈ పుస్తకమును ఒక గొప్ప సాటిలేని కార్యముగా అంగీకరించారు.

**సంస్కర్త ప్రకటణ మరియు చిహ్నా ప్రదర్శన కొరకు అంతర్జాతీయ ఆహ్వానము:–**

మార్చి 1882లో వారికి సంస్కర్త కానుకతోసత్కరించడం జరిగింది. ఆ తరువాత 1884లో మరియు 1885లో వారు యావత్ ప్రపంచ ముస్లిమేతర నాయకులకు మరియు మార్గ నిర్దేశకులకు చిహ్నా ప్రదర్శనకై అంతర్జాతీయ ఆహ్వానము ఇచ్చారు. మరియు ఈ క్రమములో ఇరవై వేల ఉర్దూ మరియు ఆంగ్ల పత్రికలను రిజిష్టర్డు ద్వారా పంపించారు. కాని పరీక్ష కొరకు ఎవరూ రాలేదు. ప్రతి ఒక్కరిని ప్రతి విరోధిని మేము పోటికి పిలిచాము.

**పవిత్ర వంశస్థాపన మరియు మస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి:–**

నవంబర్ 1884లో డిల్లి సూఫీ హజ్రత్ ఖ్వాజా మీర్ దర్ద్ రహ్మ. గారి మనుమడు హజ్రత్ మీర్ నాసిర్ నవాబ్ గారి కుమార్తె హజ్రత్ సయ్యదా నుస్రత్ జహాం బేగము గారు, వీరి వివాహములోకి వచ్చిరి. ఈ విధముగా దేవుడు సర్వ లోకాల సహాయము కొరకు ఒక పవిత్ర మరియు శుభప్రదమైన వంశమునకు పునాది వేశాడు. 1886లో దైవాజ్ఞ ప్రకారము వారు హొషాయ్యార్‌పూర్‌లో నలుబది దినములు ప్రార్థన చేశారు. దాని ఫలితముగా వారికి, తమరి భవదీయులు మరియుతమరి కుటుంబము గురించి మహా శుభవార్తలు అందినవి. అంతేగాకుండా ముస్లేహ్ మౌవూద్ వంటి పుత్రుడి వార్తనివ్వడం జరిగింది. అది 12 జనవరి 1889న సయ్యద్నా ముహమ్మద్ అల్ ముస్లేహ్ మౌవూద్ రజి. గారి కాంతి వంతమైన అస్థిత్వ జననముతో పూర్తి అయినది.

1885సం॥ చివరలో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సహాయముగా ఒక వింత చిహ్నము ప్రదర్శించాడు. అనగా 25 మరియు 28 నవంబర్ 1885 యొక్క అర్ధరాత్రి నక్షత్రములు విరిగే వింత ప్రదర్శన కనబడింది. ఆ రాత్రి అధికముగా నక్షత్రములు విరిగినవి. అనగా అధికముగా జ్వాలల వర్షము కురిసింది. ఈ విధముగా నక్షత్రములు విరుగుట చిత్ర భాషలో ఇప్పుడు ప్రపంచ సైన్యములపై దయామయుడి సైన్యముల దాడి సమయము వచ్చిందనే విషయమునకు సంకేతము, ఆకాశ శక్తులు అసాధారణ కదలికలో ఉన్నవి.

**లుధియానలో బైఅత్ కార్యక్రమము:–**

23 మార్చి 1889 యొక్క పవిత్ర దినము నిరంతము అహ్మదియ్య చరిత్రలో వైభవముగా ఉండును. ఎందుకనగా ఆ రోజు హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ లుధియాన్వి గారి యొక్క నూతన వీధిలో గల గృహములో తొలి సారి బైఅత్ కార్యక్రమము జరిగింది. మరియు 40 మంది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర హస్తముపై బైఅత్ చేశారు. మరియు ధర్మమునకు ప్రపంచముపై ఔనత్యమును కల్పించు ప్రతిజ్ఞ చేశారు. అందరి కంటే ముందుగా మౌల్వీ హకీమ్ నూరొద్దీన్ సాహెబ్ భేర్వీ (మసీహ్ మౌవూద్ ప్రథమ ఖలీఫా) గారికి ప్రథమ బైఅత్ చేయు భాగ్యము లభించింది.

**మసీహియ్యత్ ప్రకటణ:–**

1890వ సం॥చివరలో వారిపై అల్లాహ్ ప్రవక్త మర్యమ్ కుమారుడు యేసు మరణించాడు మరియు అతడి ప్రకారముగా వాగ్దానము ప్రకారము నీవు వచ్చావు అని వెల్లడించడము జరిగింది. అప్పుడు 1891వ సం॥లో వారు ఫతహ్ ఇస్లాంను తౌజీయే మరామ్ మరియు ఇజాలే ఔహాం పుస్తకములను ప్రచురించి సమయ పండితులపై కర్తవ్యమును పూర్తి చేశారు. ఇంతే కాకుండా లుధియానాలో మౌల్వీ మహమ్మద్ హుస్సేన్ బటాల్వీతో మరియు డిల్లీలో బషీర్ అహ్మద్ సాహెబ్ భూపాలీతో సాటిలేని చర్చలు చేశారు.

**మహ్దియ్యత్ ప్రకటణ:–**

ఇస్లామ్‌లో మసీహ్ మౌవూద్ కాలమును గూర్చి వాగ్దానము చేయబడిన మహ్దిని నేనే కాని నేను ఏ యుద్ధ ప్రచారముతో అవతరించబడలేదు. నా యొక్క పని శాంతి మరియు సంధి పద్ధతిన నియమించ బడిందనే ప్రకటన కూడ వారు చేశారు. వారు హత్యలు చేయు మహ్ది వచ్చుననే ముస్లిముల ఆలోచనను తప్పు మరియు అసత్యమని నిరూపించారు. వాస్తవమునకు మసీహ్ మరియు మహ్ది వేరు వేరు అస్తిత్వము కాదని ఒకే వ్యక్తికి రెండు వేరు వేరు నామములు. అనగా మసీహ్ పోలిక అయినందు వలన రాబోవు వాగ్దత్త పేరు మసీహ్ అని మరియు ఆం హజ్రత్ (స.అ.స) యొక్క ఛాయ మరియు శిష్యత్వము అయినందున వారి పేరు మహ్ది అగును. ఒక హదీసులో కూడ వచ్చిన విధముగా మసీహ్ మౌవూద్‌తప్ప ఇంకెవరూ మహ్ది లేరని వారు (అ) ఉపదేశించారు.


J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

**ప్రథమ వార్షిక మహాసభ:–**

27 డిసంబర్ 1891 సం॥లో జమాఅతే అహ్మదియ్య యొక్క ప్రథమ వార్షిక సభ ఖాదియాన్‌లోని మస్జిద్ అక్సాలో జుహర్ నమాజ్ తరువాత నిర్వహించబడింది. ఇందులో హజ్రత్ మౌలానా అబ్దుల్ కరీమ్ సియాల్కోట్ రజి.హుజూర్ రచన ఆస్మానీ ఫైసాలా ను చదివి వినిపించారు. సభ ముగిసింది. ఈ ప్రథమ సభలో కేవలము 75 మంది పాల్గొన్నారు.

**విక్టోరియా మహారాణికి ఇస్లాం అహ్వానము:–**

1893సం॥లో వారు ఆయినా కమాలాతే ఇస్లామ్ పేరుతో ఒక పరిపూర్ణ గ్రంథమును వ్రాశారు. అందులో విక్టోరియా మహారాణి ఇస్లామ్ స్వీకరించుటకు ఆహ్వానమిచ్చారు. అప్పుడు నిజాయితి గల అల్లాహ్ వ్యక్తి ఖ్వాజాగులామ్ ఫరీద్ చాచడ్ గారు ఘననివాళి సమర్పించారు. జూన్ 1897లో మహారాణి యొక్క జూబ్లీవేడుక జరిగినది. ఆ వేడుకలో వారు మహారాణికి మళ్లీ ఇస్లామ్ ఆహ్వానము ఇవ్వడమే కాకుండా ఇంగ్లాండ్‌లో ఒక సర్వధర్మ సభ గురించి ప్రతిపాదన కూడ ప్రవేశపెట్టారు.

**మూడు ప్రధాన పరిశోధనలు:–**

1895 సంవత్సరమునకు ఒక ప్రత్యేకత గలదు. ఆ సంవత్సరము వారు అల్లాహ్ సహాయ సహకారములతో ఇస్లామ్‌కు విజయ భేరిని మ్రోగించే మూడు జ్ఞాన పరిశోధనలు చేశారు. ఈ విధముగా వారు బ్రహ్మాండమైన నిదర్శనములతో

1) అరబీ భాష అన్ని భాషలకు తల్లి వంటిది. 2) హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు) యొక్క సమాధి ఖానియార్ లో గలదు. 3) సిక్కు ఉద్యమ స్థాపికులు ముస్లిములై ఉండెనని నిరూపించారు.

**అరబ్బీలో పోటికి ఆహ్వానము:–**

దేవుడు వారిని ఇస్లామ్ సేవ కొరకు అవతరింపజేశాడు మరియు వారిని ఖుర్ఆన్ జ్ఞానములతో సుసంపన్నము చేశాడు. వారు (అ) 1893వ సం॥లో పండితులకు, అరబ్బీని వాగ్ధాటి, వాక్చాతుర్యముగా ఖుర్ఆన్ మజీద్ యొక్క వివరణలో తనతో పోటి చేయగలరని ఆహ్వానించారు. వారు దేవుడి వైపునుండి ఒక రాత్రి వారికి 40వేల అరబ్బీ విషయములను నేర్పించడము జరిగిందని కూడ ప్రకటన చేశారు. దేవుడు వారికి అరబ్బీలో ఇతర వ్యక్తి వారికి పోటిగా నిలబడలేని విధముగా సంపూర్ణ శక్తిని ప్రసాదించాడు. అంతిమ జీవితం వరకు వారు ఈ ప్రకటనను పునరావృత్తం చేశారు కాని ఎవరికి కూడ వారి యొక్క అరబ్బీ రచనలకు పోటి గా వ్రాయు సహాసం కలుగలేదు. వారి యొక్క అరబ్బీ మొత్తం పుస్తకములు దాదాపు 21 వరకు గలవు.

**సూర్యచంద్ర గ్రహణముల చిహ్నము:–**

1894లో అల్లాహ్ తాలా వారికి సహాయముగా ఒక గొప్ప చిహ్నము చూపించాడు. అదేమనగా పూర్వము నుండి మహ్దీ మౌవూద్ గురించి తెలుపబడిన ఆ ప్రాచీన భవిష్యవాణి ప్రకారము 1311 హిజ్రి ప్రకారము 1894వ సంవత్సరము రమజాన్ మాసంలో చంద్రుడు మరియు సూర్యుడికి గ్రహణము సంభవించినది. ఈ గ్రహణము ప్రత్యేకత ఏమనగా దీని గురించి ముందు నుండే రమజాన్ మాసములో ఫలాన ఫలాన తేదీలలో సూర్యుడు మరియు చంద్రుడికి గ్రహణము సంభవించునని నిర్ణీత తేదీలు తెలుపడంజరిగింది. మరియు అప్పుడు ఒక వ్యక్తి మహ్దీవియ్యత్‌కు వాదియై యుండును. అతడు దేవుడి వైపు నుండి అయి ఉండును. 1894 రమజాన్‌లో సరిగ్గా ఈ నియమములోనే ఈ చిహ్నము వెలువడింది ఇంతకు ముందు చిహ్నము ఎప్పుడూ వెలువడలేదు.

**ప్రవక్త (స.అ.సం) గౌరవ సంరక్షణ కొరకు చట్టపరమైన ఉద్యమం:–**

1895 సం॥లో భారతీయ శిక్షల సెక్షన్ 298ని విస్తృతం చేయవలసినదిగా అభ్యర్తించారు. మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క గౌరవ సంరక్షణ కొరకు ఒక చట్టపరమైన ఉద్యమమును చేపట్టారు. దీనికి ముస్లిమ్ వీధులలో

**అహదీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**ప్రపంచ ధర్మముల మాహా సభ లాహొర్:–**

డిసెంబర్ 1896 సంవత్సరము చివరి వారములో లాహొర్‌లో ఒక ప్రపంచ ధర్మముల సదస్సును నిర్వహించడము జరిగింది అందులో వారు ఇస్లామి వ్యాఖ్యాతగా బాధ్యతను నిర్వర్తించారు. వారు ఇస్లామ్ తత్వజ్ఞానము శీర్షికన ఒక వివేకవంతమైన వ్యాసమును వ్రాసారు. దీనిని హజ్రత్ మౌలానా అబ్దుల్ కరీం సియాల్కోట్ గారు చాలా వాగ్ధాటిగా వినిపించారు. వారు అంతకు ముందు ఈ వ్యాసము ఉన్నతముగా ఉండునని పత్రికా ప్రకటన ద్వారా భవిష్యవాణి చేశారు. అదే విధముగా ఆచరణలోకి వచ్చింది. మరియు ఇస్లామ్‌కు వారి హస్తముల ద్వారా గొప్ప విజయము ప్రాప్తించింది. దీనిని ఉర్దూ మరియు ఆంగ్ల పత్రికల వారు కూడ అంగీకరించారు.

**హజ్రత్ బాబా నానక్ రహ్మాతుల్లాహ్ గూర్చి ఒక గొప్ప పరిశోదన:–**

అదే కాలములో అనగా 1895లో వారు ఒక గొప్ప పరిశోధనా ప్రకటన చేశారు. అదే మనగా హజ్రత్ బాబా నానాక్ సాహెబ్ గారు హిందువుల కుటుంబములో జన్మించారు, కాని వాస్తవానికి వారు ఒక పవిత్రమైన ముస్లిం సాధువుగా జీవించారు. వారు హిందువు ధర్మముతో విసిగిపోయి చివరికి ఇస్లామ్‌ను స్వీకరించినారు. బాబా సాహెబ్ ఎలాంటి శాసన గ్రంథమును ప్రవేశపెట్టలేదు. అంతేగాకుండా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వము మరియు ఖుర్ఆన్ కరీమ్ శాసన గ్రంథమును విశ్వసించేవారు. మరియు ముస్లిముల వలే నియమానుసారం నమాజ్ సలుపేవారు. మరియు ఇస్లామ్ సర్వ ఆజ్ఞనలను పాటించేవారు. మరియు అల్లాహ్ గృహము (ఖాన కాబా) కు హజ్ కూడ చేశారు. మరియు గుర్దాస్‌పూర్ జిల్లాలో గల డేరా బాబానానాక్ లో చోలా గలదు. అది కూడ వారు ముస్లింలే అగునని నిరూపిస్తుంది.

**భవిష్యవాణి ప్రకారము లేఖ్రాం వినాశనము:–**

పండిత్ లేఖ్రాం సంబంధము ఆర్య సమాజంతో నుండెను. ఇస్లామ్ మరియు ఇస్లాం స్థాపికులను దుర్భాషలాడేవారు. సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ప్రశ్నకు అతడు చాలా నిసిగ్గుగా మరియు పోకిరి తనముతో నా గురించి ఏది అనుకుంటే ఆ భవిష్యవాణిని ప్రచరించగలవని అన్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఆరు సంవత్సరాల లోపు అతడి మరణంను గూర్చి భవిష్యవాణి ప్రచురించారు. ఆ విధముగా 2 మార్చి 1897న ఈ ప్రవక్త విమర్శకుడు సరిగా తమరి భవిష్యవాణి ప్రకారము ముహమ్మద్ (స) వారి పదునైన కత్తితో ముక్కలు ముక్కలు చేయబడ్డాడు.

అహ్మదీయేతరుల వెనుక నమాజ్ చేయకుండా ఉండుటకు మరియు వారికి అహ్మదీ అమ్మాయిలను ఇవ్వకుండా ఉండుటకు గురించి ఆదేశములు:–

1898వ సం॥లో వారు దేవుడి ఆజ్ఞాతో రెండు ఆదేశములు జారి చేశారు. మొదటిది ఒక ముందు ఏ అహ్మదీ, ఇతర అహ్మదీయేతర ఇమామత్ (అనుచరుత్వము)లో నమాజ్ చేయకూడదు. ఈ ఆజ్ఞ ప్రకటనను వారు 1900 సం॥లో లిఖిత పూర్వకముగా కూడ జారి చేశారు. రెండవది ఏ అహ్మదీ అమ్మాయి ఇతర ఏ అహ్మదీయేతర అబ్బాయితో వివాహము చేసుకోకూడదు.

**పంజాబ్‌లో ప్లేగ్ వ్యాధి తీవ్రత మరియు జమాఅత్ అసాధారణ అభివృద్ధి:–**

ప్లేగ్ వ్యాధి ఒక అంటువ్యాధి, దీని సూక్ష్మజీవులు ఎలుక ద్వారా వ్యాపిస్తాయి. మరియు ఈ వ్యాధి ప్రకృతి శక్తి ప్రకారము ఏర్పడుతుంది. ఆ విధముగా ప్రారంభములో ప్లేగ్‌వ్యాధి ముంబైలో ప్రబలింది . అది ఇంకా పంజాబ్‌లో రాలేదు. అప్పుడు 1898 సం॥లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక స్వప్నమును చూశారు. పంజాబ్‌లో కొందరు నలుపు రంగు వికారమైన మొక్కలు నాటుచున్నారు.

**అహదీస్ బోధనలు**

**"ఒక మునసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన మునసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

తమరు వారిని ఇవి ఎలాంటి మొక్కలు అని అడిగినప్పుడు వారు ఇవి ప్లేగ్ వ్యాధి మొక్కలు, అది ఇప్పుడు ఈ పంజాబ్ ప్రాంతములో వ్యాపించును. మరియు ప్రజల అధర్మము మరియు వారి పరిస్థితి క్షీణించుటకే ఈ వ్యాధి వ్యాపించుటకు ఆధ్యాత్మిక కారణము అని కూడ వారికి తెలుపడం జరిగింది. ఈ ప్లేగ్ వ్యాధి ద్వారా దేవుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను విశ్వసించు, తిరస్కరించు వారి మధ్య తారతమ్యము నెలకొల్పారు. వారు (అ) నిలయములో (గృహము) పాల్గొన్నవారిని అల్లాహ్ తాలా కాపాడుతాడు. తద్వారా అది ప్రజల కొరకు భయంకరమైన చిహ్నముగా ఉండును.

**ఏజాజుల్ మసీహ్ మరియు తోహఫ గోలడ్వియాల రచన మరియు ప్రచురణ:-**

28 ఆగష్టు 1900న హుజూర్ గోల్డా షరీఫ్ ప్రముఖ మఠాధిపతి అయినా మెహర్ అలీ షా గారికి వివరణ వ్రాయుటకు ఆహ్వానించిరి. ఆ పెద్ద మనిషి ఈ ఆహ్వానమును తప్పించుకున్నారు. కాని హుజూర్ వారిపై వేరే విధముగా ఆ కార్యము పూర్తి చేశాడు. ఆ విధముగా ఒకటి ఏజాజుల్ మసీహ్ పేరుతో సూరహ్ ఫాతిహ్ నామమున అరబీలో బహుమాన వివరణను ప్రచురించినారు. అందులో తమరి నిజాయితికి తిరస్కరణకు వీలుకాని నిదర్శనములను లిఖించారు. పీర్ మొహర్ అలీ గారు జీవితమంతా దీనికి సమాధాన మివ్వలేకపోయాడు.

**దైవవాణి ప్రసంగము:-**

క్రీ.శ 1900 సం॥ ఆరంభములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వాస్తవముల ద్వారా ఒక అతి రమణీయమైన మరియు విజ్ఞానమైన చమత్కారము ప్రదర్శితమైనది. ఈదుజ్జుహా (బక్రీద్) సందర్భమున నీవు అరబీ భాషలో ప్రసంగము ఇవ్వవలెను. మేము నీకు సహకరించుదుమని దేవుడు తమరిని ఆజ్ఞాపించాడు. ఇంతకు ముందు వారు ఎన్నడు అరబీ భాషలో ఉపన్యాసము చేయకున్నను వారు ఆ దేవుడి ఆదేశము ప్రకారము ప్రసంగం కొరకు నిలబడినారు. మరియు త్యాగము అనే అంశముపై ఒక సుదీర్ఘ ఉపన్యాసమును ప్రారంభించారు. ఈ ఉపన్యాసము దైవవాణి ప్రసంగము (కుత్బా ఇల్హామియా) పేరుతో ప్రచురించబడింది.

**అహ్మదియ్య సంఘము నామకరణము:-**

1901సం॥లో ప్రభుత్వము ప్రకారం జనాభా లెక్కలు జరుగుచున్నవి. కావున తమరు 4 నవంబర్ 1900 సం॥లో పత్రికా ప్రకటన చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కరుణామయ నామము అహ్మద్ ఉండెను. అందువలన ఈ వర్గము పేరు అహ్మదీయ్య సంఘము అని నామకరణం చేయడం జరుగుచున్నది. తద్వారా ఈ పేరు వింటూనే ప్రతి వ్యక్తి ఈ సంఘము ప్రపంచములో శాంతి మరియు సంధిని వ్యాపించుటకు వచ్చిందని తెలుసుకొందురు.

**రివ్యూయుఆఫ్ రిలీజియన్స్ ఆరంభము మరియు ఇతర పత్రికలు సంచికలు:-**

1902న తమరి ఆజ్ఞతో ఉర్దు ఆంగ్లములో రియాయు ఆఫ్ రిలీజియన్స్ సంచికను ప్రారంభించడం జరిగింది. దీరి ద్వారా పశ్చిమ దేశాలలో ప్రచారమునకు నూతన శకము ప్రారంభమైనది. ఈ సంచిక ధార్మిక విప్లవ వాతవరణమును సృష్టించింది.

**అహ్మదియ్య సంఘ అద్భుతమైన అభివృద్ధి:-**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవుడి ద్వారా ముందే దైవవాణి పొంది దేశము ప్లేగు వ్యాధి వలయములో రానున్నదని ఈ ప్రమాదము నుండి అల్లాహ్ తాలా తమరిని, తమరి పుణ్యసంఘము వారిని దివ్య చమత్కార రూపంలో రక్షించునని తెలిపారు. అదే విధముగా 1902 సం॥లో ప్లేగు వ్యాధి ప్రతివైపున ఒక ప్రళయమును రేపింది. కాని సంఘ నీతి మంతులు మరియు ముఖ్యముగా వారి అద్దార్ (గృహము వారు) ఈ దాడి నుండి పూర్తి సురక్షితముగా ఉన్నారు. దేవుడి ఈ చమత్కార వ్యవహారము ను చూసి లెక్కలేని పవిత్ర ఆత్మలు, వారిని విశ్వసించాయి. దాఫి ఉల్ బలా మరియు కిస్తీయే నూహ్ ఆ కాలపు గుర్తుంచుకోదగిన రచనలు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనల సారంశము:-**

1902వ సం॥లో ప్లేగ్‌వ్యాధి ఉధృతమైనప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన సంఘమునకు హితబోధ చేశారు. ప్రజలను వినాశనం నుండి కాపాడుటకు ఒక పుస్తకమును వ్రాసి ప్రచురించారు. తమరు దాని పేరు కిస్తియే నూహ్ అని నామకరణం చేశారు. అనగా వినాశ ఉప్పెనలో ఈ పుస్తకము ఒక నూహ్ అలైహిస్సలాం పడవ లాంటింది. ఇందులో కూర్చొని ప్రజలు వినాశనము నుండి కాపాడబడుదురు. ఈ పుస్తకములో వారు తమ బోధనల సారాంశమును ప్రవేశపెట్టిరి. తమ సంఘముతో ఏ సిద్ధాంతములను మరియు ఏ సత్కర్మలను ఆశించవచ్చునో తెలిపారు.

**జమాఅత్‌లో చందాలా వ్యవస్థ:**

తమరు అలైహిస్సలాం వైపు నుండి ప్రతి ఒక్కరు ఖచ్చితముగా నియమాను సారం నెలసరి చందా ఇవ్వవలెనని ఎలాంటి ప్రేరణ లేకుండెను. జమాఅత్ యొక్క అన్ని విధముల వ్యయాలు జమాఅత్ మిత్రులు తమ సంతోషంతో పంపించిన చందాలతో పూర్తి చేసేవారు. కాని ఇప్పుడు ప్రతి శాఖ వ్యయములు పెరిగినవి. ప్రత్యేకముగా అతిథి గృహముల ఖర్చులు చాలా ఎక్కువైనవి. కావున తమరు 1902 సం॥లో ఒక పత్రికా ప్రకటన ద్వారా సంఘము పేరున ఇక ముందు ప్రతి అహ్మది నియమానుసారం నెలసరి చందా ఇవ్వవలెను. ఇందులో ఏ విధమైన వెనుకంజ ఉండకూడదు. తమరు ఈ చందాకు ఎటువంటి నిర్ణీత శాతం నియమించలేదు. డబ్బు నిర్ణయము ప్రతి వ్యక్తి యొక్క నిర్ణీత శాతం మరియు పరిస్థితులపై వదిలినారు. కాని ప్రతి వ్యక్తి తన కొరకు ఒక మొత్తమును నియమించుకొని సమాచారమిచ్చుట అని వార్యము చేశారు. ఈ పునాది రాయిపైనే పరంపర యొక్క చందాల, రాబడుల భవనము నిలబడి ఉన్నది.

**ఏజాజ్ అహ్మదీ రచన :-**

8 నవంబర్ నుండి 12 నవంబర్ అనగా కేవలం నాలుగు రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అమృతసర్ చర్చ గురించి ఒక పుస్తకమును రచించారు. ఇందులో ఒక అద్భుత అరబ్బీ స్తోత్రమును కూడ వ్రాశారు. 15 నవంబర్‌న ప్రచురించి దాని పేరు ఏజాజ్ అహ్మది అని నామకరణం చేశారు. అందులో మైల్వీ సనా ఉల్లా అమృత్సర్ మరియు ఇతర పండితులకు ఒకవేళ వారు అయిదు రోజులలో అంతే ప్రామాణికమైన వ్యాసముతో ఇటువంటి అరబ్బీ స్తోత్రమును ప్రచురించినచో నేను ఎటువంటి జాప్యం లేకుండా వారికిపది వేల రూపాయలను ఇచ్చెదను. కాని దానితో పాటు ఇది ఎప్పుడు జరుగదు అని భవిష్యవాణి చేశారు. " దేవుడు వారి కలములను విరిచి వేయును మరియు వారి హృదయమును మంద బుద్ధిగా చేయును" ఆ విధముగా రాచ కలము యొక్క భవిష్యవాణి అక్షరాలుగా పూర్తి అయినది.

**వ్యాజ్యముల నూతన పరంపర:-**

1903 నుండి 1905 వరకు వారు వ్యాజ్యముల ఒక నూతన పరంపరను ఎదుర్కొన్నారు. దీని ప్రారంభములో తమరు జీలమ్‌కు ప్రయాణము చేయవలసి వచ్చింది. అందులో వారికి అల్లాహ్ తాలా గొప్పస్వీకారమును ప్రసాదించాడు. మరియు వేల మంది ప్రజలు వారి సంఘములో ప్రవేశించారు. జీలమ్ వ్యాజ్యములో విముక్తి పొందారు. కాని వెంటనే మౌల్వీ కరీంద్దీన్ కూడ జీలమ్ న్యాయస్థానములో అభియోగము దాఖాలు చేశారు. అది జూన్ 1903లో బదిలీ అయి గుర్దాస్ పూర్‌లో ఒక మత పక్షపాతి అయినా ఆర్య చందులాల్ యొక్క న్యాయస్థానముకు వచ్చింది. ఆర్య ప్రజలు లేఖ్రామ్ హత్య తరువాత తమరి రక్తమునకు దాహార్థులు అయిరి. ఆ అవకాశమును అమూల్యమైనదిగా భావించారు. చందులాల్‌ను కలసి వారి(అ) ఖైది గురించి పన్నాగము చేశారు. కాని చందులాల్ దేవుడి ఆగ్రహ జ్వాలలకు గురి అయినాడు. మరియు తమరు హైకోర్టులో సగౌరవంగా విడుదల అయినారు. ఇది జనవరి 7, 1905 నాటి సంఘటన.

**మినారతుల్ మసీహ్ శంఖుస్థాపన:-**

13 మార్చి 1903వ సం॥లో శుక్రవారము రోజున హుజూర్ (అ) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిని నెరవేర్చుటకు మినారతుల్ మసీహ్‌కి శంఖుస్థాపన చేశారు. ఇది ద్వితీయ ఉత్తరాధికత్వ తొలి నాళ్ళలో పూర్తి అయినది.

**తాలీముల్ ఇస్లాం కాలేజ్ (కళాశాల) ప్రారంభము:-**

18 మే 1903న ఖాదియాన్‌లో తాలీముల్ ఇస్లాం కాలేజీ ప్రారంభము జరిగింది. ఈ వేడుకకు హుజూర్ అనారోగ్యముగా ఉండుట వలన స్వయముగా రాలేకపోయారు. కాని బైతుద్దుఆలో ఈ కాలేజి కొరకు చాలా ప్రార్థనలు చేశారు. వీటి స్వీకారముతో తాలీముల్ ఇస్లామ్ కాలేజ్ ఒక సజీవ మరియు మూర్తిభవించిన సిద్ధాంతముగా మారింది.

(తదుపరి సంచికలో)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 06 FEB 2025, Issue No - 6.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

**(గత సంచిక తరువాత)**

గోయిటెమాలాకు చెందిన మరొకరు డోమింగో తివల్ గారిట్లనిరి. నేను కాబున్ జమాఅత్‌కు చెందినవాడిని. ఖలీఫా గారు ఇక్కడికి రావడం వలన నేను నా ఆధ్యాత్మికత, నావిశ్వాసం ఉత్సాహంతో పొంగిపోవడంను అనుభూతి చెందుతున్నాను. ఖలీఫా గారితో కొన్ని రోజులు గడుపు అవకాశం లభించినందుకు నేను అదృష్టముగా భావిస్తున్నాను. వీరు బైఅత్ చేసి కొంత కాలమే అయినను నాతో ఎంతో ఉద్వేగభరితంగా ఇట్లనిరి. మా ప్రాంతములో చాలా పేదలున్నారు. చాలా దూరమైన ప్రాంతము. రహదారులు కూడ సరిగ్గా లేవు. నా జాతి ప్రజలు కూడ అహ్మది ముస్లిములగుటకు దుఆ చేయగలరు. నాకందిన అల్లాహ్ తఆలా శుభములు నా జాతి ప్రజలకు కూడ అందుగాక! దుఆ కొరకు వారెంతో గద్గధ స్వరముతో ఈ మనవి చేశారు. అక్కడ కూడ జమాఅతులు ఏర్పాటగుగాక!

మరల గోయిటే మాలాకు చెందిన మర్తెజా తీవిల్ గారిట్లనిరి. గతంలో నేను ఖలీఫాను కేవలం ఫోటోలలో చూచే దానిని, నేడు సమీపం నుండి చూచు అదృష్టంను, వారి సమీపంలో కూర్చొను భాగ్యమును పొందుచున్నాను. నేను నాలో ఒక పరివర్తనపు అనుభూతిని పొందుచున్నాను.

మరల క్లొడియా గారిట్లనిరి. నేను చాలా సంతోషంగా ఉన్నాను. నన్ను నేను అదృష్టవంతురాలిగా భావిస్తున్నాను. నాపై అల్లాహ్ తాలా అనుగ్రహంను కురిపించాడు. నా అనుభూతులను తెలియపర్చుడానికి నాకు పదాలు దొరకడం లేదు. నా విశ్వాసం, వినమ్రత పెంపొందుటకు దుఆ చేయగలరని మీతో విన్నవించు కుంటున్నాను.

మరల మెక్సికోకు చెందిన చియాపస్ నుండి విచ్చేసిన ఖదీజ గారిట్లనిరి. ఖలీఫతుల్ మసీహ్‌ని కలుసుకునే అవకాశం లభించినందుకు నేను అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మా ప్రశ్నలకు సమాధానాలు దొరికాయి. ఇస్లాం పట్ల నా అభిమానం పెరిగింది. బైఅత్ చేయడం వలన నా విశ్వాసం తాజాదనమును పొందింది. నా మరియు మా చియాపస్ జమాఅత్ సభ్యులందరి విశ్వాసం, విజ్ఞానం పెరుగుటకు దుఆ చేయగలరని ఈ సందర్భముగా విన్నవించు కుంటున్నాను.

యాస్మిన్ గోమేజ్ గారిట్లు తెల్పిరి. ఎంతో మరుపురాని అద్భుత క్షణాలు. మరిచిపోలేని అనుభూతి. నాలో కలిగే ఉద్వేగం వలన ఆనందభాష్పాలు కారాయి. ఖలీఫాతో జరిగిన భేటి తరువాత నా జీవితంలో ఒక మార్పు కలుగుతుందని నేను ఆశిస్తున్నాను.

మెక్సికోకు చెందిన నూతన అహ్మది మిత్రులు జీసెస్ గారిట్లనిరి. జమాఅత్‌తో సంబంధము ఏర్పడుట ఒక పెద్ద వరము. అల్లాహ్ తఆలా నా దుఆలను ఆమోదించుట నా అదృష్టము. నేను అంధకారములో వుండగా అల్లాహ్ తఆలా నన్ను, నా కుటుంబాన్ని జ్యోతి వైపు తీసుకొచ్చెను. నా జీవితములో మార్పు కలుగుటకు నాకొక అవకాశమును కల్పించెను. ప్రార్థనల గురించి నేను కొన్ని ప్రశ్నలు అడుగగా వాటన్నింటికి సంతృప్తినిచ్చు సమాధానములు లభించాయి.

లైలా లతీఫ్ గారిట్లనిరి. ఖలీఫాను గతంలో కేవలం టీవిలో మాత్రమే చూసేదానిని. కాని నేడు ప్రత్యక్షముగా చూచు భాగ్యము లభించింది. ఫలితముగా నా భావాలు, ఆలోచనలే పూర్తిగా మారిపోయాయి.

పనామా నుండి హిలియో డోరో గారు భార్య పిల్లలతో వచ్చారు, వారిట్లనిరి. ఖలీఫా గారిని కలుసుకున్న రోజు నిజానికి మాకు ఎంతో అదృష్టమైన రోజు. ఆ రోజును గూర్చి మేము పదాలలో తెలుపలేక పోవుచున్నాము. డోరో గారు ఎంతో అభిమానాన్ని, వినమ్రతను వ్యక్తపర్చారు.

బెలిజ్ నుండి ఒక బృందం వచ్చింది. వారిలో నుండి గోల్డా మార్టిన్ గారిట్లనిరి. ఇదెంతో మనోరంజకమైన, శుభప్రదమైన అద్భుత క్షణం. నేను చాలా ఉద్వేగమునకు గురైనాను. నా ఈ ప్రయాణం నాకు ఎల్లప్పుడు గుర్తుండును.

మరల ఆ బృంద సభ్యులలో నికోల్ అవిలేజ్ గారిట్లు తెల్పిరి. ఎంతో భావోద్వేగపూరిత కలయిక ఇది. యు.కే వార్షిక సభకు రావాలని ఖలీఫా గారు నన్ను ఆహ్వానించిరి. అందుకు నాకు చాలా ఆనందం కల్గింది. మరో సభ్యురాలు ఫ్లోరెంటినా గారిట్లనిరి. ఇదెంతో ఆనందకరమైన రోజు. మరల 13,14 సం॥ల ఒక బాలిక ఇట్లనెను. పశ్చత్తాపానికి గురయ్యే విషయము ఏదియును వర్తమాన ఖలీఫా ఎదుట మాట్లాడకూడదని ముందు నాకు భయముండెను. అయినను భేటి చాలా మంచిగా జరిగెను. ఆ బాలికలలో ఖిలాఫత్ పట్ల గౌరవము, మర్యాద చాలా వున్నది. ఆ బాలికలు " హై దస్తే ఖిబ్ల నుమ " పద్యంను కూడ చదివి వినిపించారు.

ఇదే విధంగా ఇంకా విభిన్న దేశముల నుండి వచ్చిన చాలా మంది స్త్రీ, పురుషులున్నారు. వారందరు ఎంతో విధేయత, విశ్వసనీయతను చూపిరి. అల్లాహ్ తఆలా అందరి విధేయత, విశ్వసనీయతను పెంచుగాక!, వారిని నిజమైన అహ్మదీయులుగా చేయుగాక!

అమెరికా మీడియా కవరేజి: అల్లాహ్ తాలా కృప వలన అమెరికా మీడియా బృందం చాలా బాగా పని చేసింది. వారికి అనేక మీడియా సంస్థల వారితో మంచి సంబంధాలు గలవు. ఆ బృందంలో కొన్ని మూర్పులు చేయడం జరిగింది. గతంలో ఉన్న బృందం కూడ చాలా బాగా పని చేసింది. అమెరికాలో టి.వి. ద్వారా మొత్తం 28 లక్షల 69 వేల కంటే అధిక జనాభాకు జమాఅత్ సందేశ మందించబడెను. రేడియో కార్యక్రమాల ద్వారా మొత్తం 53 లక్షల 98 వేల కంటే ఎక్కువ మందికి జమాఅత్ సందేశ మందించబడెను. డిజిటల్ ఫోరమ్ వెబ్ సైట్లు, సోషల్ మీడియా ద్వారా మత్తం 20 లక్షల మంది వరకు సందేశమందెను. పత్రికలలో 45 వ్యాసములు ముద్రించబడెను. ఆయా ప్రముఖ పత్రికలు ఇలా గలవు. దా బాల్టిమోర్ సన్, దా ఫిలాడెల్ఫియ ఇంక్వేరర్, రిలీజియన్ న్యూస్ సర్వీస్, హ్యూస్టన్ క్లోర్నికల్ మొ॥నవి. వీటిద్వారా సుమారుగా 10 మిలియన్ల కంటే అధిక ప్రజలకు సందేశమందెను.

గోయిటేమాలాలో కూడ మీడియా ప్రసరాలు చాలా బాగా కొనసాగాయి. గోయిటేమాలా యొక్క జాతీయ పత్రిక ప్రెన్సా లిబ్రీ అక్టోబర్ మాసంలో దాని మొదటి పేజిలో నాసిర్ ఆసుపత్రిని గూర్చి ఫోటోతో సహా ప్రచురిస్తూ ప్రారంభోత్సవంను గూర్చి పూర్తి వివరముగా ప్రచురించారు. ఈ పత్రిక ప్రతి రోజు ఒక లక్ష ముప్పైవేల సంఖ్యలో ప్రచురించబడుతుంది. సుమారు దీనిని నాలుగు లక్షల మంది చదువుతుంటారు. అదే విధముగా మరో జాతీయ పత్రికలో నాసిర్ ఆసుపత్రిని గూర్చి ఒక వ్యాసంను ప్రచురించడం జరిగింది. ఎల్ పిరియోడికో అనే జాతీయ పత్రిక నాసిర్ ఆసుపత్రిని గూర్చి ఒక నివేధికను ప్రచురించారు. అదే విధముగా గోయిటే మాలాకు చెందిన మరో టీ.వి చానల్ నా గురించి ప్రచారం చేస్తు, ఆసుపత్రిని గూర్చి ఒక డాక్యుమెంటిరిని ప్రసారం చేయడం జరిగింది. జాతీయ రేడియో చానల్స్‌లో కూడ ప్రసారాలు కొనసాగించడం జరిగింది.ఈ విధముగా చూసినచో ఒక అంచనా ప్రకారము లాతీనీ అమెరికాలోని వివిధ దేశముల ప్రింట్ మీడియా, వివిధ పత్రికలు, టెలివిజన్ ఛానళ్ళ ద్వారా సుమారు 32 మిలియన్ల ప్రజలకు నాసిర్ అసుపత్రి ప్రారంభోవత్స వార్తల ద్వారా ఇస్లాం సందేశమందెను. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ పర్యటన అన్ని విధాలా శుభదాయకము, సఫలముగా కొనసాగెను. భవిష్యత్తులో కూడ దీని సత్ఫలితములను అల్లాహ్ తఆలా వెల్లడించుగాక!.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz